APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



## ట్రంప్ కొత్త హెయిర్‌స్టైల్‌పై రచ్చ..

### సోషల్ మీడియాలో మీమ్స్ వెల్లువ!

- లాస్ వెగాస్‌లో కొత్త హెయిర్‌స్టైల్‌తో కనిపించిన డొనాల్డ్ ట్రంప్
- ఆయన జుట్టుపై సోషల్ మీడియాలో మీమ్స్, జోకులు వైరల్
- ట్రంప్ లుక్‌పై ఆయన సోదరుడి కుమార్తె మేరీ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
- చిత్తవైకల్యంతో బాధపడిన తన తండ్రిని ట్రంప్ గుర్తుచేశారని వ్యాఖ్య
- ట్రంప్ జుట్టుపై ఏఐ జనరేటెడ్ వీడియో కూడా ఆన్‌లైన్‌లో హల్‌చల్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన హెయిర్‌స్టైల్‌తో వార్తల్లో నిలిచారు. ఇటీవల లాస్ వెగాస్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన సరికొత్త లుక్‌తో కనిపించారు. గతంలో కంటే భిన్నంగా, మరింత ఒత్తుగా, బంగారు రంగులో మెరిసిపోతున్న ఆయన జుట్టు అందరి దృష్టినీ ఆకర్షించింది. ఆయన తన ప్రసంగంలో ఆర్థిక విజయాల గురించి మాట్లాడుతున్నప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఆయన కొత్త హెయిర్‌స్టైల్‌పైనే చర్చ మొదలైంది.ఆగస్టు 5న లాస్ వెగాస్‌లోని రెడ్ రాక్ క్యాసినోలో జరిగిన కార్యక్రమంలో ట్రంప్ పాల్గొన్నారు. అయితే, ఆయన ప్రసంగం కంటే ఆయన తలకట్టే పెద్ద హాట్ టాపిక్‌గా మారింది. నెటిజన్లు ఆయన కొత్త లుక్‌పై మీమ్స్, జోకులతో హోరెత్తించారు. కొందరు "ట్రంప్ పెద్ద జుట్టు మీమ్స్ హద్దులు దాటాయి" అని కామెంట్ చేయగా, మరికొందరు "ట్రంప్ వయసు వెనక్కి వెళ్తోందనడానికి ఇదే నిదర్శనం. ఆయన హెయిర్ అద్భుతంగా ఉంది" అని ప్రశంసించారు. ...మిగతా 2 లో...



## నా రాజీనామాకు కారణమదే

- తొలిసారి స్పందించిన ధర్మేంద్ర ప్రధాన్
- రాజీనామాపై మౌన

నీట్ పేపర్ లీక్ వివాదంపై విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి పదవికిదోవ పట్టించే ప్రయత్నాలు జరిగాయని, అంసరిగ్గా మోట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.




# నేడు నాగార్జునసాగర్‌లో వరుణయాగం..

### పూర్ణాహుతిలో పాల్గొననున్న సీఎం రేవంత్‌రెడ్డి

నీలగిరి వార్త

ఆగస్టు రెండో వారం వచ్చినా సరైన వర్షాలు కురువకపోవడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కృష్ణా, గోదావరి నదుల పరీవాహక ప్రాంతాల్లో వర్షాలు కురువాలని కోరుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు నాగార్జునసాగర్‌లోని విజయవిహార్ గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో వరుణయాగం నిర్వహించనున్నది. 108 మంది రుత్వికులు, 11 హోమగుండాలతో ఈ యాగాన్ని నిర్వహిస్తారు. 2:45 గంటలకు నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని బీసీ రెసిడెన్షియల్ పాఠశాలకు చేరుకోనున్న సీఎం రేవంత్‌రెడ్డి, అక్కడి నుంచి విజయవిహార్‌కు చేరుకొని పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొననున్నారు.

### పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి కేసీఆర్ పరామర్శ..

## రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం అందజేత

- నల్లబెల్లిలో దివంగత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ
- హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసీఆర్
- రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం చెక్కులు అందజేత
- సుదర్శన్‌రెడ్డితో అనుబంధాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగం
- పార్టీ అండగా ఉంటుందని కుటుంబానికి భరోసా



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ జిల్లా నల్లబెల్లిలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామ ర్శించి, వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ...మిగతా 2 లో...

## యువత రాజకీయాలలో మార్పు తీసుకురావాలి"

### "విద్యార్థి నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

### బీ.సీ.సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్.

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 09

మునగాల:యువత రాజకీయాలలో మార్పు తీసుకురావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్ అన్నారు ఆదివారం బారకత్ గూడెం గ్రామంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన నిరుద్యోగ యువత సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నీతి నిజాయితీ ధర్మంతో కూడిన నాయకులు ఉంటేనే దేశంలో మార్పు రావాలంటే యువత రాజకీయాల్లో రావాలని ఆయన అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఎంతోమంది బలహీన వర్గాల విద్యార్థులు ఆత్మబలిదానం చేసుకున్నారని అయినా తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యార్థుల సమస్యలు నిరుద్యోగుల సమస్యలు తాండవం చేస్తున్నాయని రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ 8,500 కోట్లు ఫీజు బకాయిలు చెల్లించకపోవడం వలన విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు అలాగే నిరుద్యోగ యువతకు నిరుద్యోగభృతి ఉద్యోగాల నోటిఫికేషన్లు వేయకపోవడం వలన నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలని గురుకులాలు కూడా పెంచాలని ఆయన అన్నారు ప్రభుత్వంపై డిమాండ్లపై స్పందించకుంటే బీసీ ఉద్యమ రథసారథి ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తానని అన్నారు,ఈకార్యక్రమంలో బీసీ సేన జాతీయ కార్యదర్శి డాక్టర్ నరాల రుక్మారావు, బరకత్ గూడెం సర్పంచ్ చల్లా గురవయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఏనుగుల నాగేశ్వరరావు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పోలోజు మహేష్, చారి బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బత్తుల రాంబాబు,బీ.సీ.సంఘం జిల్లా నాయకులు సంద్రాల లింగయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వేట శివాజీ,




యాదవసంఘంనాయకులు బడుగుల నాగర్జున,యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి ఆకుల గోపీచంద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## ఆగస్టు 10 "నేడు జరిగే జైల్ బరో " కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### సిపిఎం పార్టీ మండలకార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు"పిలుపు


మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 09



మునగాల: క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మికు లు, వ్యవసాయ కార్మికులు, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 10న జరుగు జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఎం పార్టీ మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా రైతు కార్మిక వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అఖిల భారత కిసాన్ సభ, సిఐటియు, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం పిలుపుమేరకు ఆగస్టు 10న నేడు కోదాడలో నిర్వహించనున్న దేశవ్యాప్త జైల్ భరో కార్యక్రమశీ. విదేశీ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల వల్ల దేశంలోని వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోయి రైతులు దివాలా తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతు పండించిన పంటకు మద్దతు ఇవ్వాలని రుణ విమోచన చట్టం చేయాలని విద్యుత్ సవరణ బిల్లును నూతన విత్తన చట్టాలను,ఉపసంహరించుకోవాలని, డిమాండ్ చేశారు. లేబర్ కోడ్ లను రద్దు చేయాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి బడ్జెట్ తగ్గించే కుట్రలను తిప్పి కొట్టలని అన్నారు.

## సర్వసభ్య సమావేశం

నాంపల్లి నీలగిరి వార్త ఆగస్టు 09:



ఈనెల12న మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పివిఎస్ ఆర్కే శర్మ తెలిపారు. గ్రామ సర్పంచులు మండల అధికారులు పంచాయతీ కార్యదర్శిలు ప్రజా ప్రతినిధులుసకాలంలో తప్పకుండా హాజరు కాగలరని కోరారు.

# కేటీఆర్ చేతుల మీదుగా అమ్మారావేపాట ఆవిష్కరణ

### నాంపల్లి వాసి ప్రణిత ప్రతిభను అభినందించిన మాజీ మంత్రి కేటీఆర్

**నాంపల్లి నీలగిరి వార్త ఆగస్టు 09:**

మండలంలోనిదామెర గ్రామనికి చెందిన యువ ప్రతిభావంతురాలు ప్రణిత అఫీషియల్ యూట్యూబ్ ఛానల్ స్వయంగా నిర్మించి నటించిన 'అమ్మారావే ఎల్లమ్మ రావే' ప్రత్యేక పాటను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ చేతులు మీదుగా హైదరాబాద్‌లో వైభవంగా ఆవిష్కరించారు.పాట విశేషాలు తెలుసుకున్న కేటీఆర్ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రణిత, పాట నిర్మాణంలో ఎదుర్కొన్న అనుభవాలను మరియు పాట నేపథ్యాన్ని కేటీఆర్‌కు వివరించారు. పాట రూపకల్పన శైలిని ఆసక్తిగా అడిగి తెలుసుకున్న కేటీఆర్, ప్రణితను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి కళారంగంలో స్వయంప్రతిభతో ముందుకు సాగడం ఎంతో ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని మంచి కార్యక్రమాలతో సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు."గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన యువత కళారంగంలో తమ ప్రతిభను చాటుకోవడం అభినందనీయం.దామెరలోఆనందోత్సాహాలుకేటీఆర్ చేతుల మీదుగా 'అమ్మారావే' పాట ఆవిష్కరణ కావడం పట్ల ప్రణిత కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు నాంపల్లి మండల ప్రజలు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ప్రతిభకు ఇటువంటి వేదికపై గుర్తింపు లభించడం మండలానికే గర్వకారణమని స్థానికులు పేర్కొన్నారు. ఈ గుర్తింపు ప్రణితకు మరింత ఉత్సాహాన్ని అందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.




# రోడ్డు మార్జిన్ మట్టికని జేసీబీతో తవ్వకాలు!

### మొద్దులచెర్వు-విజయరాఘవపురం రహదారిపై అధికారుల పర్యవేక్షణ ఏదీ?

**తవ్వకాలు చేసిన వారిపై కొరడా ఝుళిపించాలని ప్రజల డిమాండ్..**

**ప్రమాదాలకు అవకాశం ఉందంటున్న ప్రయాణికులు..**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 09**

మొద్దులచెర్వు నుంచి విజయరాఘవపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా మార్జిన్ కోసం పోసిన మట్టిని కొందరు రైతులు, రాజకీయ నాయకుల సహకారంతో జేసీబీల ద్వారా తవ్వి తమ పొలాల్లో కలుపుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రహదారి విస్తరణ, మార్జిన్ పనుల్లో భాగంగా పోసిన మట్టిని తొలగించడంతో రోడ్డు అంచులు ప్రమాదకరంగా మారుతున్నాయని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కన ఉన్న భూముల యజమానులు తమ పొలాలను చదును చేసుకునేందుకు మార్జిన్ మట్టిని తవ్వడం వల్ల రహదారి అంచులు బలహీనపడే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో వాహనదారులు అదుపుతప్పితే ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా రహదారి భద్రతకు సంబంధించిన మార్జిన్ మట్టిని అనుమతులు లేకుండా తొలగించినట్లు తేలితే, సంబంధిత వ్యక్తులపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, స్థానికులు అధికారులను కోరుతున్నారు. రహదారి ఇరువైపులా పరిస్థితిని అధికారులు పరిశీలించి, ప్రమాదాలకు తావులేకుండా మార్జిన్‌ను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# వెంకటేశ్వర్లు కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న దాతలు

### స్పందించిన దేవరకొండ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్

### వెంకటేశ్వర్ల కుటుంబానికి 10,000 ఆర్థిక సహాయం

**దేవరకొండ నీలగిరి వార్త**

ఆయుష్మ 24 న్యూస్ అక్షర రూపంలో దువ్వ వెంకటేశ్వర్ల దీనస్థితిపై వరుసగా అక్షర రాసింది. ప్రతి వేలాదిమందికి చేరి ఆయన జీవిత (జీవన) ఆర్థిక స్థితిగతులను తట్టి లేపింది. మాయదారి రోగం జీవితాన్ని చిన్నాభిన్నం చేసి దిక్కుతోచని స్థితిలోకి నెట్టింది.కూలి నాలి చేసే చేస్తే గాని గడవని కుటుంబం నేడు మంచానికే పరిమితమైన ప్రతి హృదయాన్ని కదిలించిన అక్షరంతోవేదనను అక్షర అక్షరం పొల్లు పోకుండా ప్రచురించడంతో కొందరు సానుభూతిని తెలియజేస్తూ కుటుంబానికి ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరుకుంటే, మరికొందరు తామున్నాము అంటూ ముందుకు వచ్చి తోచినంత ఆర్థిక సహాయం అందిస్తున్నారు .హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సేవలు ప్రశంసనీయం10,000 ఆర్థిక సహాయం అందించిన హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు దేవరకొండ పట్టణానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్ అసోసియేషన్ సభ్యులు అంతా కలిసి తమకు తోచినంతగా ఆర్థిక సహాయాలను అందించడంతో పదివేలు పోగైన నగదును ఆదివారం దువ్వ వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి ఆరోగ్య పరీక్షలను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు అందించారు. ఆరోగ్య ఆర్థిక సహాయాలలో దేవరకొండ పట్టణంలోని హెల్పింగ్ హ్యాండ్ అసోసియేషన్ సేవలు ప్రశంసనీయమని పలువురు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో కేశ నరేష్, నరేష్ రెడ్డి,7వ,



వార్డు కౌన్సిలర్ హనుమంతు సాయి చంద్ర గౌడ్, పగిడిమర్రి నాగరాజు, అంజి చారి, బాదం నరేష్, కోర్ర సుమన్, జెల్లా అంజి తదితరులు పాల్గొన్నారు.

# యువతే కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక

### ప్రజాసేవే యువజన కాంగ్రెస్ లక్ష్యం కిన్నెర హరికృష

**దేవరకొండ నీలగిరి వార్త**

యువతను రాజకీయంగా, సామాజికంగా చైతన్యవంతం చేసి దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో ఏర్పడిన యువజన కాంగ్రెస్ ప్రజాసేవలో ముందుండాలని దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ అన్నారు.యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ప్రసూతి పొందిన బాలింతలను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాలింతలకు బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కిన్నెర హరికృష్ణ మాట్లాడుతూ, యువజన కాంగ్రెస్ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా యువతను ప్రజాసేవ వైపు నడిపించే శక్తివంతమైన వేదికగా పనిచేస్తోందన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పోరాడుతూ వచ్చిందని తెలిపారు.యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, ప్రజా సమస్యలపై అవగాహన కల్పించడం, ప్రజాస్వామ్య వ్యవస్థలో యువత భాగస్వామ్యాన్ని పెంచడం, సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించడం, ప్రజలకు అండగా నిలవడం యువజన కాంగ్రెస్ ప్రధాన లక్ష్యాలని అన్నారు.యువత రాజకీయాల్లోకి రావడం అంటే కేవలం పదవుల కోసం రావడం కాదు.. ప్రజల కోసం పనిచేసే బాధ్యతను స్వీకరించడం. ప్రజల కష్టాల్లో తోడుగా నిలిచి, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడే నాయకత్వాన్ని తయారు చేయడమే యువజన కాంగ్రెస్ అసలు లక్ష్యం అని కిన్నెర హరికృష్ణ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ బలమైన వెన్నెముక లాంటిదని, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంలో యువన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో యువతను ఏకం చేసి, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.ప్రజాసేవలో భాగంగా పేదలు, మహిళలు, వృద్ధులు, యువత, విద్యార్థులు, రైతులు, కార్మికులకు అండగా నిలవాలని, అత్యవసర సమయాల్లో ప్రజలకు సహాయం చేయడంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలని అన్నారు. ప్రసూతి అనంతరం ఆసుపత్రిలో ఉన్న బాలింతలను పరామర్శించి పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు అందించడం కూడా ప్రజాసేవలో భాగమేనని సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవరకొండ నియోజకవర్గ



ఎమ్మెల్యే బాలు నాయక్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, యువతకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వారికి చేరవేయడంలో యువజన కాంగ్రెస్ నాయకులు కీలక పాత్ర పోషించాలని కిన్నెర హరికృష్ణ కోరారు.యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజాసేవలో దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు మేడ సైదులు, నేనావత్ మోతిలాల్. నియోజకవర్గం ఉపాధ్యక్షులు కేతావత్ రమేష్. నియోజకవర్గం ప్రధాన కార్యదర్శులు ఏకుల అంబేద్కర్, ఉమేర్ ఖాషీం, దుబ్బ చరణ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగటి హరీష్, దేవరకొండ మండల అధ్యక్షుడు ముకురోజు రాజు, చందంపేట మండల సాయి రాథోడ్, నేరడుగొమ్ము అధ్యక్షుడు నీలం ఆంజనేయులు యాదవ్, పీఏపల్లి అధ్యక్షుడు రమేష్ నాయక్, దేవరకొండ పట్టణ అధ్యక్షులు మహ్మద్ ఇస్మాయిల్. ఆయా మండలాల కార్యవర్గ సభ్యులు రేకులగడ్డ సర్పంచ్ ఎలుక జలంధర్, కొర్ర రమేష్ నాయక్. కేతావత్ సుభాష్. పొట్ట ప్రభు, కొర్ర కుమార్, ధన్ రాజ్ యాదవ్. చందంపేట సోషల్ మీడియా కోఆర్డినేటర్లు బొడ్డుపల్లి మల్లిఖార్జున్. లింగాల నాగేష్ గౌడ్. భూతం వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# అజాగ్రత్త, నిర్లక్ష్యంతోనే రోడ్డు ప్రమాదాలు

## ఎస్పి నరసింహ ఐపిఎస్.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 09**



మునగాల: ముకుందాపురం వద్ద రోడ్డు ప్రమాదఘటన స్థలం, శనివారం పరిశీలించిన ఎస్పి నరసింహ ఐపిఎస్, మునగాల మండలపరిధి జాతీయ రహదారి 65 పై ఉన్న బ్లాక్ స్పాట్స్ పరిశీలన.మునగాల:గురువారం రోజు రాత్రి 7 గంటల సమయంలో ద్విచక్ర వాహనం రోడ్డు ప్రమాదానికి గురై తండ్రి కొడుకులు ఇద్దరూ మృత్యువాత పడ్డారు. ఈ ఘటనకు సంబంధించి సంఘటన స్థలాన్ని శనివారం రోజున స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, స్థానిక ఎస్ఐ, జాతీయ రహదారుల అధికారులతో కలిసి సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ పరిశీలించారు. ఈ సంఘటనకు సంబంధించి పటిష్టంగా దర్యాప్తు చేసి ప్రమాదానికి గల కారణాలను నివేదిక తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మండల పరిధిలో ఉన్న జాతీయ రహదారి 65 పై మాధవరం స్టేజి, మొద్దుల చెరువు స్టేజి, మునగాల గ్రామం పరిధి, ముకుందాపురం, ఆకుపాముల గ్రామాల వద్ద ఉన్న తరచూ ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్స్ పరిశీలించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు జరగకుండా లోపాలను త్వరగా సవరించాలని ఆదేశించారు.

అనంతరం గ్రామాల వద్ద స్థానిక ప్రజలకు మాట్లాడారు. అధికంగా రోడ్డు ప్రమాదాలు నిర్లక్ష్యం అజాగ్రత్తతోనే జరుగుతున్నాయని జాతీయ రహదారుల వెంట ఉన్న గ్రామాల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పశువులను రోడ్లపైకి వదల వద్దని, వ్యవసాయ పనులు కూలి పనుల నిమిత్తం వెళ్లే వాహనాలు తప్పుడు మార్గంలో తీసుకు వెళ్ళకూడదని సూచించారు. వాహనదారులు గ్రామాల వద్ద వేగ నియంత్రణ పాటించాలని కోరారు. మనం తీసుకునే జాగ్రత్తలే రోడ్డు ప్రమాదాల బారి నుండి రక్షిస్తాయని తప్పకుండా హెల్మెట్ ధరించాలని సీటు బెల్టు పెట్టుకోవాలని తెలిపారు. పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు. స్థానికంగా ప్రజా రవాణా చేసే ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు ఇతర వాహనాలకు మార్గాన్ని ఇవ్వాలని తెలిపినారు. మధ్య మధ్యలో వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ మాట్లాడటం, మెసేజ్లు చేయడం పూర్తిగా ఆపేయాలి. ముందు వెళ్తున్న వాహనానికి, మీ వాహనానికి మధ్య తగినంత దూరం పాటించాలి. బ్రేకులు, లైట్లు, టైర్ల కండిషన్‌ను క్రమంగా తనిఖీ చేసుకోవాలి. రాత్రి పూట హైబీమ్ లైట్లను అవసరమైనప్పుడే వాడాలి, ఎదుటివారిని ఇబ్బంది పెట్టకూడదు అని కోరారు.

# బోనాల పండుగ వేడుకలలో పాల్గొన్న అట్టేపల్లి రామప్రభు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**




బోనాల పండుగ సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం.ఎ నగర్ , స్టాలిన్ నగర్ లతో పాటు వివిధ కాలనీ లలో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన బోనాల వేడుకల్లో అట్టేపల్లి రామప్రభు ఆయన టీమ్ సభ్యుల తో కలిసి పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. అందరి పై అమ్మవారి దయ ఉండాలని ఆయన ప్రార్ధించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు రామప్రభు ను శాలువాలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వేల్పుల రాజశేఖర్,అట్టేపల్లి ప్రశాంత్,అడప అజయ్,రాజు, ప్రసాద్, శ్రీను, ప్రదీప్, సాయి గౌడ్ వివిధ కాలనీ ల ప్రజలు పాల్గొన్నారు.

# కీ॥శే॥ యలమంచిలి నరేంద్రనాథ్ గారికి ఘన నివాళి

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

ఇటీవల స్వర్గస్థులైన కీ॥శే॥యలమంచిలి నరేంద్రనాథ్ పెద్దకర్మ కార్యక్రమం లింగంపల్లిలోని గుల్మోహర్ పార్క్ కాలనీ నందు నిర్వహించబడింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ వీరితో పాటు మియాపూర్ సీనియర్ నాయకులు , ఇతర ఆత్మీయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా యలమంచిలి నరేంద్రనాథ్ మృతి పట్ల తమ సంతాపం ను వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్టసమయంలో వారికి భగవంతుడు ధైర్యాన్ని, మనోబలాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు దొప్పలపూడి వినోద్ చౌదరి,బాలు, వరుణ్, అభి,సింహాచలం, రాజేష్, సాయి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన వేడుకలు

**జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి భారీ గా తరలివచ్చిన అభిమానులు..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త -**

శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కార్యకర్తలు, అభిమానులు జన్మదినం ను పురస్కరించుకొని బోనాల పండుగ సందర్భంగా పలు ఆలయాల వద్ద భక్తులకు పళ్ళు, అన్నదానం కార్యక్రమము ను నిర్వహించారు. తారానగర్ శ్రీశ్రీశ్రీ తుల్జాభవాని అమ్మవారి ఆలయంలో బోనాల పండుగను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్న మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. తారానగర్ వాసులు, గోపినగర్, నెహ్రూనగర్ తదితరులు కాలనీ వాసులు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. అనంతరం ఎంఐజి శ్రీ ఎల్లమ్మ ఆలయంలో మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్ పర్సన్ రాగం సుజాత యాదవ్ సహకారంతో ఎంతో వైభవోపేతంగా అలంకరించిన శ్రీ ఎల్లమ్మ ఆలయంలో మాజీ కార్పొరేటర్ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. రాజీవ్ గృహకల్పలో కాలనీవాసుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛనాలతో పూర్ణకుంభంతో, సన్నాయి మేళాలతో భాణాసంచాలు పేలుస్తూ మాజీ కార్పొరేటర్ కి ఘనంగా స్వాగతం పలికారు. ఏర్పాటు చేసిన బర్త్డే కేకు ను కట్ చేయించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆర్జికే ఆలయంలో అమ్మవారి ఆశీస్సులను అందుకున్నారు. అనంతరం హుడా ట్రేడ్ సెంటర్ రామాలయం వద్ద భద్ర కాళీ మాత ఆశీస్సులు అందుకొని శ్రీరామచంద్రమూర్తి అయ్యవారి సమక్షంలో కాలనీవాసులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలో పాల్గొన్నారు. చందానగర్ లోని వేమూ కుంట అమ్మవారి ఆలయంలో మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ . ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మాజీ కార్పొరేటర్ ని కలిసి పూలమాలలు, శాలువాలతో సన్మానించి బర్త్డే కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు మాజీ కార్పొరేటర్ సేవలను కొనియాడుతూ.. ఆయన ఆయురారోగ్యాలతో, సుదీర్ఘ ప్రజాసేవ కొనసాగాలని ఆకాంక్షించారు. మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను. మన డివిజన్‌లో బోనాల వేడుకలు ఎటువంటి ఇబ్బంది లేకుండా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికీ మాజీ కార్పొరేటర్ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.



# బోనాల పండుగ ఉండడంతో యూత్ కాంగ్రెస్ దినోత్సవం మర్చిపోయాం

**యూత్ కాంగ్రెస్ దినోత్సవం.. మండల అధ్యక్షుడి మౌనం..!!**

**యూత్ కాంగ్రెస్ దినోత్సవం మరిచిన మండల అధ్యక్షులు..!!**

**నవాబ్‌పేట్‌లో కార్యక్రమాలు లేకపోవడంపై కార్యకర్తల అసంతృప్తి.**

**దినోత్సవం జరుపుకోవడానికి బోనాల పండుగ అడ్డమా**


**యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తలారి శేఖర్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట మండలం**

యూత్ కాంగ్రెస్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, నవాబ్‌పేట్ మండలంలో మాత్రం ఎలాంటి కార్యక్రమం నిర్వహించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. యువతను పార్టీకి మరింత చేరువ చేయడంతో పాటు, యువ కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపాల్సిన రోజున మండల స్థాయిలో కనీసం కార్యక్రమం కూడా నిర్వహించకపోవడం చర్చనీయాంశంగా మారింది.యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను సమన్వయం చేసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాల్సిన బాధ్యత మండల నాయకత్వంపై ఉన్నప్పటికీ, మండల అధ్యక్షుడు తలారి శేఖర్ ఈ కార్యక్రమాన్ని పట్టించుకోకపోవడం పట్ల పలువురు కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాలను ముందుండి నిర్వహించాల్సిన నాయకత్వమే ముఖ్యమైన దినోత్సవాన్ని విస్మరించడం ఏమిటని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.యువత పార్టీకి వెన్నెముకగా నిలుస్తున్న నేపథ్యంలో వారిని సమన్వయం చేయడం, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, యువ కార్యకర్తలను చైతన్యపరచడం వంటి కార్యక్రమాలపై మండల నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఇకనైనా పార్టీ కార్యక్రమాల విషయంలో నిర్లక్ష్య వైఖరిని వీడి, యువ కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగాలని వారు కోరుతున్నారు.









# అక్నాపూర్ గ్రామంలో ఎంతో వైభవంగా బోనాల పండుగ వేడుకలను జరుపుకున్న గ్రామస్తులు

## భక్తిశ్రద్ధలతో గ్రామదేవతలకు బోనాలు సమర్పించిన గ్రామ పెద్దలు,ప్రజలు -- మొక్కులు తీర్చుకున్న భక్తులు.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

గ్రామ ప్రజల ఆరాధ్య దైవాలైన గ్రామదేవతలను ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో కొలుస్తూ, గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటల అభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. గ్రామదేవతల ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని భక్తులు విశ్వసిస్తారు. ఈ సంప్రదాయంలో భాగంగా నవాబుపేట్ మండలం అక్నాపూర్ గ్రామంలో గ్రామదేవతల బోనాల పండుగను గ్రామ ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.బోనాల పండుగ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను తయారు చేసి, అలంకరించి భక్తిశ్రద్ధలతో గ్రామదేవతలకు నైవేద్యంగా సమర్పించారు. గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామంపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు ప్రార్థించారు.బోనాల పండుగతో అక్నాపూర్ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మాజీ వైస్ ఎంపీపి కే. బంధయ్య గౌడ్, ఉపసర్పంచ్ సంజీవ్ రావు, వార్డు సబ్యులు,మహిళలు, యువత, గ్రామ పెద్దలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. గ్రామదేవతల ఆశీస్సులతో గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.






# పులిమామిడి గ్రామంలో అంగరంగ బోనాల పండుగ వేడుకలు

**గ్రామ సర్పంచ్ దాన నర్సింలు జోగిని శ్యామల నృత్యాలు గ్రామ ప్రజలను ఎంతో అలరించాయి**

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నవాబుపేట్ మండల పరిధిలోని పులుమామిడి గ్రామంలో బోనాల పండుగ జరుగుతున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సికింద్రాబాద్ మహంకాళి మందిరం నుండి జోగి శ్యామల ఆదివారం గ్రామ సర్పంచి దాన నర్సింలు ఇంటి బోనం కుదిచ్చి వారి ఇంటి నుండి బయలుదేరి వీధి వీధి నుండి గల్లి గల్లి నుండి శ్యామల బోనం ఎత్తుకొని ఆడుకుంటూ పాడు కుంటూ వెళుతున్న సందర్భంగా గ్రామం లోని మహిళలంతా ఆనందోత్సవాలతో నిండిపోయారు. గ్రామంలోని మాజీ ఎంపీటీసీ పుల్లగూర, మాజీ సర్పంచి మేడిపల్లి వెంకటయ్య, ప్రభాకర్ రెడ్డి, ఫిరోజ్, గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, హాజరై జోగిని శ్యామలను షాలవాలతో సన్మానం చేశారు. వెంటనే శ్యామలవారి ఇంటి నుండి బోనం ఎత్తుకొని బయలుదేరిన శ్యామల పోచమ్మ గుడి వద్దకు గ్రామస్తులు మహిళలు భారీ ఎత్తున బయలుదేరినాది గ్రామ సర్పంచి నర్సింలు ఆధ్వర్యంలో గ్రామస్తులు అందరూ రంగ రంగా వైభవంగా గ్రామస్తులంతా బోనాలు తయారుచేసి గ్రామమంతా తిరిగి పోచమ్మ గుడి వద్ద బోనాలు గుడి చుట్టూ ప్రదర్శనలు చేసి అమ్మ వాళ్లకు ఓడి బియ్యం పూజలు చేశారు. అనంతరం మహిళలు నెత్తిన బోనంతో ఊరేగింపుగా డప్పు సప్పులతో విన్యాసాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి చుట్టూ ప్రదర్శనలు చేసినైవేద్యంగా బోనాలను సమర్పించారు. పాడి పంటలతో పల్లెలు పచ్చగా ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. గ్రామంలోనే ప్రజలందరూ ఆత్మ బంధువులతో అమ్మవారికి పూజలు నిర్వహించి కోడి పుంజులను అమ్మవారికి సమర్పించారు. గ్రామంలోని మహిళలందరూ అమ్మవారి సమర్పణతో గ్రామమంతా ఊర్లోనే ఉండి మొక్కులు తీసుకుంటున్నారు. పంట పొలం పక్కనపెట్టి గ్రామాలకు బంధువులను తీసుకువచ్చి మొక్కులు తెచ్చుకున్నారు. విన్యాసాలు ఘనంగా నిర్వహించి మహిళలు బోనాలను చేసి పూజలు చేశారు.అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి నితిన్ కుమార్. సర్పంచి దాన నర్సింలు ఉపసర్పంచి బుర్జికింది నాగిరెడ్డి, రామకృష్ణారెడ్డి, బి ర్లమల్లేశం, బుచ్చిరెడ్డి, పంచాయితీ వార్డు సభ్యులు, ఊరెళ్ళా సుధాకర్, రామలక్ష్మి, హరి ప్రసాద్, మాధురి, నవనీత, శ్యాంసుందర్ రెడ్డి, కరోబార్లు పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు బంధువులు యొక్క బోనాలు పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటూ గ్రామంలోని ప్రజలందరూ ఆనంద ఉత్సవాలలో నిండిపోయినారు. గ్రామ పెద్దలు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు యువజన సంఘాల నాయకులు డ్వాక్రా మహిళలుగ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా చందానగర్ డివిజన్ లో బోనాల మహోత్సవం

**పాల్గొన్న ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్వ సత్యనారాయణ, మియాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్, లయన్ డి ఎస్ అర్ కె ప్రసాద్ లు..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొవ్వ సత్యనారాయణ, మియాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డి ఎస్ అర్ కె ప్రసాద్, బోనాలు పండుగ సందర్భంగా చందానగర్ లోని పోచమ్మ దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన 2026 బోనాలు కార్యక్రమంలో మాజి కౌన్సిలర్ రవీందర్ రావు ఆహ్వానం మేరకు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొవ్వ సత్యనారాయణ డి ఎస్ అర్ కె ప్రసాద్ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు.అనంతరం మొవ్వ సత్యనారాయణ కి మరియు డి ఎస్ అర్ కె ప్రసాద్ కి, రవీందర్ రావు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కట్ల శేఖర్ రెడ్డి, హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ ల తోపాటుఈ కార్యక్రమంలో శ్రీ డి ఎస్ అర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు వినోద్ చౌదరి, బాలు, రాజేష్, సింహాచలం, అభి, సాయి ఈశ్వర్ తదితరులతో పాటు కాలనీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సభ్యులుపాల్గొన్నారు.



# శ్రీ జయ దుర్గా మైసమ్మ దేవాలయంలో ఘనంగా బోనాల పండుగ జాతర

## పాల్గొన్న పీఏసీ చైర్మన్ గాంధీ వారిసతీమణి శ్యామలాదేవి..

**కూకట్ పల్లి నీలగిరి వార్త ..**

శ్రీ జయ దుర్గా మైసమ్మ దేవాలయం, హైదర్ నగర్ లో ఆదివారం రోజు బోనాల పండుగ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించడంతో పాటు భక్తులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి విశేష అలంకరణ,మండపం లో వృత్తాకారంలో ఏర్పాటు చేసిన పుష్పాలంకరణ, వివిధ రకాల పుష్పా లతో రూపొందించిన అమ్మవారి ప్రతిమ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పుష్పా లతో సుందరంగా తీర్చిదిద్దిన అమ్మవారి ప్రతిమ భక్తులను విశేషంగా ఆక ట్టుకుంది. ఈ సందర్భంగా శాసన సభ్యులు, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ అరెకపూడి గాంధీ,
వారి సతీమణితో కలిసి దేవాలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అలాగే మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు కూ డా దేవాలయాన్ని సందర్శించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. బోనాల పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు దేవాలయానికి తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకు న్నారు. శ్రీయుత కమిషనర్, దేవాదాయ శాఖ ఆదేశాలు అనుసరించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా ఆలయ అధికారులు,అర్చకులు, సిబ్బంది, బాజా భజంత్రీలు, సేవకులు, పోలీస్, జిహెచ్ఎంసి, ఇతర శాఖల సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కృతజ్ఞతాభివందనం శ్రీ జయ దుర్గా మైసమ్మ దేవాలయంలో ఆదివారం రోజు నిర్వహించిన బోనాల పండుగ మహోత్సవం అంగరంగ వైభవంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్య క్రమానికి విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందిన భక్తులందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు అని ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.



# సకాలంలో వానలు కురియాలి .. పంటలు సిరులు పండాలి!

- గండిగూడెం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి ఘనంగా సారే, నైవేద్య సమర్పణ

- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న మహిళలు, స్థానికులు

**నీలగిరి వార్త పతినిధి )**




సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఏలూరు జిల్లా టి. నర్సాపురం మరియు గండిగూడెం విశ్వబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో శ్రీ గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో సారే, నైవేద్య సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామలో మంగళవాయిద్యాల నడుమ భక్తులు కోలాహలంగా ప్రత్యేక శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మరియు పెద్దలు పసుపు-కుంకుమలు, కలశాలు, అరటి గెలలు మరియు సాంప్రదాయ నైవేద్యాలను అమ్మవారి కి, స్వామివారికి ఎంతో భక్తితో నివేదించారు. విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి, అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. కాలం కలసివచ్చి సకాలంలో వర్షాలు కురిస్తేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా భక్తులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు లక్కోజు నాగాచారి, శ్రీనివాస చారి, రాయలవరపు దుర్గాచారి తదితర భక్తమహాశయులు మరియు మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

# లకుమారపు నర్సమ్మ దశదినకర్మ లో పాల్గొన్న ఎస్ రాము చౌహాన్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ లకుమారపు యాదయ్య , మల్లయ్యల మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. ఆదివారం దశదినకర్మ కార్యక్రమంలో మలక్ పేట ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్ ఆదివారం హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి సభ్యులు అనబోతు యల్లయ్య, అనుపాటి లక్ష్మయ్య, పాష, కే . పాండు, మకట్ లాల్, ఏ. సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# జంగారెడ్డిగూడెం పట్టణంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండ్రేడ్డి కిషోర్,ప్రధాన కార్యదర్శి కోనేటి చంటి ఆధ్వర్యంలో ఉత్సాహంగా "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం!

**నీలగిరి వార్త పతినిధి**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు,ఏలూరు జిల్లాలోని జంగారెడ్డి గూడెం పట్టణంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండ్రేడ్డి కిషోర్ మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి కోనేటి చంటి నేతృత్వంలో "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. అలాగే గత రెండు సంవత్సరాల్లో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ 29వ వార్డు మరియు 28వ వార్డు రాజీవ్ నగర్‌లో కొండ్రేడ్డి కిషోర్, కోనేటి చంటి ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రజలను కలిసి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కొండ్రేడ్డి కిషోర్ మరియు ప్రధాన కార్యదర్శి కోనేటి చంటి మాట్లాడుతూ.. గతంలో వృద్ధాప్య పెన్షన్ రూ. 3,000 ఉండగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దానిని రూ. 4,000కు పెంచిందని గుర్తుచేశారు. అలాగే దివ్యాంగుల పెన్షన్ రూ. 3,000 నుండి రూ. 6,000కు పెంచి పారదర్శకంగా అందిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్ తదితర సమస్యలను కొండ్రేడ్డి కిషోర్, కోనేటి చంటి మరియు ఇతర నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలపై నాయకులు సానుకూ లంగా స్పందిస్తూ.. ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, మిగిలిన సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొండ్రేడ్డి కిషోర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కోనేటి చంటి, రావూరి కృష్ణ, బొబ్బర రాజు, పాల్ కుమార్, పెనుమర్తి రామకుమార్, రాజాన పండు, దాకారపు కృష్ణ, చేను ప్రసాద్, కోటగిరి ప్రమీల, గడిగోయల రాధాకృష్ణ, కొప్పుల సురేంద్ర, గుల్లపూడి శ్రీదేవి, శీలం రాంబాబు, చిక్కాల సత్యనారాయణ, 29వ వార్డు అధ్యక్షురాలు అనిశెట్టి లక్ష్మి, ననుబోలు రాంబాబు, 28వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు తమ్మ నాగేశ్వరరావు, దేరంగుల వెంకట్, ననుబోలు అంజి, పంపాని మంగేశ్వరి, బేతాళ మురళి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాడిపూడి ముత్యాలమ్మ తల్లికి ఆషాఢ సారె

**కొవ్వూరు నీలగిరి వార్త పతినిధి**

తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలోని శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి ఆదివారం ఆషాఢ మాసం సందర్భంగా సంప్రదాయబద్ధంగా ఆషాఢ సారె సమర్పించారు. భక్తులు అమ్మవారికి పట్టు చీర, పసుపు, కుంకుమ, గాజులు, పూలు, పండ్లు తదితర మంగళ ద్రవ్యాలను సమర్పించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహిళలు, యువతులు సంప్రదాయ భక్తి గీతాలకు నృత్యాలుచేస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొ ల్పారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించ గా, ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలతో సుంద రంగా తీర్చిదిద్దారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామము నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మ వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగిందిఈ కార్యక్రమంలో తాడిపూడి గ్రామ ఆడపడుచులు, భాక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# తిరుపతిలో వైభవంగా మాతా శిశు ఆసుపత్రి ప్రారంభం

## ప్రారంభించిన క్రీడా ప్రాధికార సంస్థ అధ్యక్షులు (శాప్ చైర్మన్) అనిమిని రవి నాయుడు

**నీలగిరి వార్త పతినిధి**

తిరుపతి నగర ప్రజలకు, ముఖ్యంగా తల్లులకు మరియు శిశువులకు మెరుగైన, అత్యున్నత వైద్య సేవలను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన నూతన ఆసుపత్రి ప్రారంభోత్సవ వేడుక అత్యంత ఘనంగా జరిగింది. తిరుపతి పట్టణంలోని తిమ్మనాయుడు పాలెం వద్ద నూతనంగా నిర్మించిన అరవై పడకల ఈ అత్యాధునిక ఆసుపత్రిని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ అధ్యక్షులు రవి నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ, తిరుపతి నగరంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత చేరువ కావడానికి ఈ ఆసు పత్రి ఎంతగానో దోహదపడు తుందని ఆకాంక్షించారు. నేటి కాలం లో మాతా శిశు సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ఆధునిక వైద్య సదుపాయాలతో అరవై పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురా వడం ఎంతో అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో ఆసుపత్రి యాజమాన్య సభ్యులు డాక్టర్ రేష్మా రెడ్డి, శ్రీ ప్రభావ తదితరులు పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వివిధ వైద్య విభాగాలు, ఆధునిక పరికరాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమ ంలో పలువురు వైద్య నిపుణులు, ప్రముఖులు మరియు స్థానికులు కూడా పెద్ద సంఖ్యలో విచ్చేసి వేడుకను విజయవంతం చేశారు.



# జంగారెడ్డిగూడెం పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- ఘనంగా నియామక మహోత్సవం!

**నీలగిరి వార్త పతినిధి**

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం స్థానిక పాత బస్ స్టాండ్ వద్దగల ఎంబీ సోషల్ క్లబ్ ఆవరణలో జంగారెడ్డిగూడెం పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ నియామక మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. పట్టణంలోని ప్రతీ వార్డు నుంచి పద్మశాలి కుటుంబ సభ్యులు విశేష సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు .అలాగే గణేశుని ప్రార్థన, పద్మశాలి ఆడపడుచుల జ్యోతి ప్రజ్వల న, వందేమాతరం గీతాలాపనతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి సంఘ పెద్దలు మసరం ధనరాజు, సింగదాసు సత్యనారాయణ, గిడుతూరి రాము, తీడా మహేష్, కన్నా గోపాల కృష్ణ, గుదే వెంకటరత్నం గార్లు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. అలాగే, ఏపీపీఎస్ (ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం) తరపున ఏలూరు జిల్లా అధ్యక్షులు రాపోలు భావనా రుషి, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాతకుంట్ల రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తాడేపల్లి ఉమ, చింతలపూడి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గిడుతూరి శైలజ, నియోజకవర్గ సెక్రటరీ తిప్పాని దుర్గారావు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ముఖ్య సలహాదారులు కోదాటి బోళస్వామి, తిప్పాని చిన్ని, దేవక రామకృష్ణ, కోదాటి వీరాస్వామి, శీలమంతుల రామకృష్ణ, గిడుతూరి మారేష్ ను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన అధ్యక్షులు గిడుతూరి సాయిశ్రీనివాస్, సెక్రటరీ దొడ్డి రమేష్ మాట్లాడుతూ--- పద్మశాలి సంఘ బలోపేతానికి, ప్రతీ కుటుంబానికి అండగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. నూతన కార్యవర్గ వివరాలను పరిశీలిస్తే: అధ్యక్షులుగా గిడుతూరి సాయిశ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కానూరి యస్వంత్, శీరం వెంకటరామకృష్ణ, దొడ్డి హైమావతి, సెక్రటరీగా దొడ్డి రమేష్, జాయింట్ సెక్రటరీలుగా ఇమ్మంది శ్రీనివాస్, నీలి గంగ బాబు, దొంతు జగదీష్, నందం రేఖా కుమార్, ట్రెజరర్‌గా బోసుకొండ శ్రీనివాస్, వైస్ ట్రెజరర్‌గా బిత్రా శేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గిడుతూరి సూరిబాబు ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా తుమ్మ చిలక కుమారీ, భీమా శ్రీనివాస్, కూసం సత్యనారాయణ, శీలం శ్రీనివాస్, గుండా శ్రావణి, తెడ్లపు వెంకటేశ్వర రావు, తిప్పాని లక్ష్మి, దెందులూరి వంశీ, గిడుతూరి నాగలక్ష్మి, నీలి లింగరాజు, మందనపల్లి అప్పారావు, మీసాల రవి, జొన్నాధుల స్వరాజ్య లక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. చివరగా జాతీయ గీతాలాపనతో, సభ్యులందరి కృతజ్ఞతలతో సభ ముగిసింది.

# పోలీస్ అమరవీరుల త్యాగాలే నేడు నెలకొన్న శాంతికి పునాది

**తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్.**

**పోలీస్ అమరవీరుల కుటుంబాల కోసం. '**

**TG-VEER ప్రత్యేక గ్రీవెన్స్ పోర్టల్‌ను ప్రారంభించిన డీజీపీ.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పర్యటనలో భాగంగా తెలంగాణ డీజీపీ శ్రీ సీవీ ఆనంద్, నక్సలిజంపై పోరాటంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 28 మంది పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల కుటుంబాల సమస్యలను పరిష్కరించేందుకు TG-VEER పేరుతో ప్రత్యేక గ్రీవెన్స్ పోర్టల్‌ను డీజీపీ ప్రారంభించారు. ఈ పోర్టల్ ద్వారా అమరవీరుల కుటుంబ సభ్యులు తమకు సంబంధించిన ఆర్థిక సహాయం, ఎక్స్‌గ్రేషియా, కారుణ్య నియామకాలు, ఇంటి స్థలాల కేటాయింపు, స్థలాల రిజిస్ట్రేషన్/టైటిల్ సమస్యలు, పెన్షన్, ఇతర సంక్షేమ పథకాలు ప్రభుత్వ పరంగా అందాల్సిన ప్రయోజనాలకు సంబంధించిన ఫిర్యాదులను ఒకే వేదిక ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది. అమరవీరుడి ఉద్యోగ వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు, ఇప్పటివరకు అందిన ప్రయోజనాలు, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు (GOs) తదితర సమాచారాన్ని కూడా ఈ పోర్టల్‌లో సమగ్రంగా పొందుపరచనున్నారు. యూనిట్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పర్యవేక్షించి, వాటి పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా ఈ పోర్టల్‌ను రూపొందించారు. ఈ సందర్భంగా డీజీపీ క్యూఆర్ కోడ్‌తో కూడిన కుటుంబ కార్డులను అమరవీరుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా నేరుగా TG-VEER గ్రీవెన్స్ పోర్టల్‌కు వెళ్లి తమ సమస్యలను నమోదు చేసుకోవచ్చు. ఈ పోర్టల్‌ను రూపొందించిన ఎస్ఐబీ అధికారులు రాష్ట్రంలోని అన్ని యూనిట్లకు వెంటనే సమాచారం అందించి, ఆయా యూనిట్ల పరిధిలోని అన్ని పోలీస్ అమరవీరుల కుటుంబాల నుంచి సమస్యలు, ఫిర్యాదులను సేకరించి, వాటిపై సమగ్ర నివేదికను సమర్పించాలని డీజీపీ ఆదేశించారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబ సభ్యులు తమకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను డీజీపీ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఎక్స్‌గ్రేషియా, ఆర్థిక సహాయం, ఇంటి స్థలాల కేటాయింపు, స్థలాల రిజిస్ట్రేషన్ మరియు టైటిల్ సమస్యలు, పెన్షన్, ఇతర సంక్షేమ అంశాలకు సంబంధించిన సమస్యలను వివరించారు. కుటుంబ సభ్యులు తెలిపిన సమస్యలను డీజీపీ సావధానంగా విని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అమరవీరుల కుటుంబాలకు అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ, వారి సమస్యలను వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీమతి శ్వేత ఐపీఎస్ను డీజీపీ ఆదేశించారు. ఈ సందర్భంగా డీజీపీ శ్రీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ, తన వృత్తి జీవిత ప్రారంభ దశలో నక్సలిజం తీవ్రంగా ఉన్న సమయంలో వరంగల్‌లో విధులు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. విధి నిర్వహణలో తమ ప్రాణాలను కోల్పోయిన పోలీస్ అధికారులు, సిబ్బంది కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలనని తెలిపారు. నక్సలిజం ప్రభావిత ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితులను, ఎదురుకాల్పులు, దాడులు, ఆకస్మిక దాడులు వంటి సవాళ్లను గుర్తుచేస్తూ, నేడు ఈ ప్రాంతంలో నెలకొన్న ప్రశాంత వాతావరణం, శాంతిభద్రతలకు పోలీస్ అమరవీరుల త్యాగాలే ప్రధాన పునాది అని





డీజీపీ పేర్కొన్నారు. విధి నిర్వహణకు తమ ప్రాణాల కంటే ప్రాధాన్యతనిచ్చి త్యాగాలు చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన భవన నిర్మాణాన్ని పరిశీలించిన డిజిపి నిర్మాణంలో ఉన్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ భవనం పరిశీలన అనంతరం నేర సమీక్ష సమావేశానికి వెళ్లే ముందు డీజీపీ శ్రీ సీవీ ఆనంద్ నిర్మాణంలో ఉన్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. భవన నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యే దశకు చేరుకున్న నేపథ్యంలో, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీమతి శ్వేత ఐపీఎస్ కొనసాగుతున్న పనుల వివరాలను డీజీపీకి వివరించారు. కొత్త పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందేలా భవనం రూపకల్పన ఉండాలని డీజీపీ సూచించారు. అంతర్గత పరిపాలనా సామర్థ్యం పెంపొందించడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి, మెరుగైన నిఘా వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. కార్యాలయ ప్రాంగణంలో ఉపయోగంలో లేని, శిథిలావస్థకు చేరుకున్న నిర్మాణాలను తొలగించాలని, కొత్త కార్యాలయ భవనానికి వెళ్లే అంతర్గత రహదారులను మెరుగుపరచాలని డీజీపీ సూచించారు. ప్రజలకు కార్యాలయం సులభంగా కనిపించేలా, సౌకర్యవంతంగా చేరుకునేలా మెరుగైన ప్రాప్యత, స్పష్టమైన దృశ్యమానత ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐ జీ ఇంటెలిజెన్స్ కార్తికేయ, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఎస్పీ సింధు శర్మ, అడిషనల్ కలెక్టర్ రవి, అడిషనల్ ఎస్పీ లు వినోద్, శ్యాం బాబు పాల్గొన్నారు.

# తెలంగాణ బైండ్ల ఉద్యోగుల సంఘం విజన్ మీట్--2026 కార్యక్రమానికి

**ముఖ్యఅతిథిగా హాజరైన.**

**వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బైండ్ల సమాజం విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో మరింత ముందుకు సాగాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు యువత విద్యకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన బీట్ తెలంగాణ బైండ్ల ఉద్యోగుల సంఘం విజన్ మీట్--2026 కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన తాను పార్లమెంట్ వరకు చేరడానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ హక్కులే కారణమని అన్నారు. కులవృత్తి ద్వారా ఆదాయం వస్తోందనే కారణంతో పిల్లల చదువును మధ్యలోనే నిలిపివేయవద్దని ఉన్నత విద్య, వృత్తి విద్యను అభ్యసించాలని కోరారు. ప్రతి ఒక్కరూ 'పే బ్యాక్ టు సొసైటీ ని అలవర్చుకోవాలని అదే స్ఫూర్తితో సమాజానికి తిరిగి సేవ చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు. బైండ్ల భవన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ని తాను, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలిసి కోరినట్లు ఎంపీ తెలిపారు. తొలి విడతగా సుమారు రూ.2 కోట్ల వరకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశామని, త్వరలోనే దీనిపై ప్రభుత్వం నుంచి జీవో వచ్చే అవకాశం ఉందని చెప్పారు. బీట్ ను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బైండ్ల ఉద్యోగులు,వ్యాపారవేత్తలు యువతను సంఘంలో భాగస్వాములను చేయాలని డా. కడియం కావ్య కోరారు. సంఘంలో గ్రూపులు, విభేదాలకు తావులేకుండా అందరూ ఒక్కటిగా ముందుకు సాగాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా సంఘం కార్యకలాపాలను విస్తృతంగా ప్రచారం చేసి సభ్యత్వాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. తమ వద్ద పెద్దగా ఆస్తులు, ఆర్థిక వనరులు లేకపోయినా నిజాయితీ, తెలివితేటలు, ప్రజాబలమే తమ పెట్టుబడి అని ఎంపీ అన్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చి తన తండ్రి కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా, తాను ఎంపీగా ప్రజాసేవలో ఉండటం గర్వకారణమన్నారు. రాజకీయ హోదాలు ఉన్నా లేకపోయినా సమాజానికి తన సహకారం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఆడపిల్లల చదువుకు తల్లిదండ్రులు ప్రాధాన్యమివ్వాలని ఎంపీ సూచించారు. పిల్లలను ఉన్నతంగా చదివించి వారు జీవితంలో స్థిరపడేలా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తూ సమాజంలో పరస్పర అనుబంధాలను పెంచుకోవాలని డా. కడియం కావ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఈఏటీ అధ్యక్షుడు చినపాక స్వామి, కోశాధికారి డా. జీలకర్ర స్వామి, ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, సంయుక్త కార్యదర్శి జీలకర్ర రామ్మూర్తి, ముఖ్య సలహాదారు కడెం ధనుంజయ,సలహాదారులు డా. జీలకర్ర సోమశేఖర్, చినపాక శ్రీనివాస ప్రసాద్, ఏ. ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# చేనేత రంగంలో రాష్ట్ర స్థాయి అవార్డును సాధించిన

**కంచ సమతను సన్మానించిన 40వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నిరుపేద కుటుంబంలో జన్మించిన కంచ సమత చేనేత రంగంలో రాష్ట్రస్థాయి అవార్డును సాధించడం ఎంతో అభినందనీయమని రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు 40వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు సోమవారం రోజున ఉర్సు ప్రతాప్ నగర్ లో ఇటీవల జరిగిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకల సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు దక్కించుకున్న ఉర్సు కురుమవాడకు చెందిన కంచ సమత ను శాలువా కప్పి బొకే ఇచ్చి మరుపల్ల రవి సన్మానించినారు కంచ సమత గతంలో హస్తకళలో రాష్ట్రస్థాయి అవార్డు సాధించిందని ఇప్పుడు చేనేత రంగంలో రాష్ట్ర స్థాయి అవార్డు దక్కించుకున్న దని కళా రంగంలో నైపుణ్యం పొందిన వ్యక్తులకు రాష్ట్ర ప్రభుత్వం గానీ కేంద్ర ప్రభుత్వం గానీ ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఇటువంటి వారికి ప్రభుత్వం వీరి చేత చేనేత రంగంలో హస్తకళలో నిరుద్యోగులకు శిక్షణ ఇప్పించడానికి ట్రైనింగ్ సెంటర్లు మంజూరు చేయాలని కోరినారు ఈ సన్మాన కార్యక్రమంలో నాయకులు మరుపల్ల గౌతం,కళ్యాణపు వెంకటేశ్వర్లు, బిట్ల మహేష్ మహేందర్ కార్ రవి, సామల రాజు, కంచ నర్సింగరావు, శివసాని ఉమాదేవి,అన్న పల్లవి, గూడూరు సంధ్య, కంచ మల్లమ్మ, ఆకుతోట దివ్య తదితరులు ఉన్నారు.



# న్యాయవ్యవస్థ పై అపారమైన విశ్వాసం ఉంది

**ఆ నమ్మకంతోనే పోరాడుతున్నాం.**

**అజంజాహి మిల్స్ వి ఆర్ ఎస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

న్యాయ వ్యవస్థ పై తమకు అపారమైన విశ్వాసం ఉందని, ఆ నమ్మకంతోనే కార్మికుల పక్షాన పోరాటం చేస్తున్నామని అజంజాహి మిల్స్ వి ఆర్ ఎస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అన్నారు. ఆదివారం నగరంలోని చింతల్ బ్రిడ్జి వద్ద వి ఆర్ఎస్ అసోసియేషన్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మృతి చెందిన తమ తోటి కార్మికులకు రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కుడికాల కుమారస్వామి, జన్ను రమేష్ లు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ పై తమకు అపారమైన విశ్వాసం ఉందని అన్నారు. ఆ నమ్మకంతోనే అజంజాహి మిల్స్ 1992-2002 వి ఆర్ ఎస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్మికుల న్యాయమైన డిమాండ్ కోసం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. అజంజాహి మిల్లు 2002లో మూత పడిందని, ఆ సమయంలో మిల్లు యాజమాన్యం అందులో పని చేసిన కార్మికులకు వాలంటరీ రిటైర్మెంట్ స్కీం ప్రకటించిందని అన్నారు. దింతో 452 ఉంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు. వీరిలో 134 మందికి మిల్లు యాజమాన్యం ఒక్కొక్కరికి 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు ఇచ్చింది. మిగిలిన 318 మంది ఉద్యోగులు తమకు కూడా 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నేషనల్ టెక్స్టైల్ కార్పొరేషన్ ను డిమాండ్ చేయగా వారి వినతిని ఎన్టిసి తిరస్కరించిందని అన్నారు. దీంతో ఆ కార్మికులు హైకోర్టులో కేసు వేయగా న్యాయవాది వాదనతో ఏకీభవించిన హైకోర్టు 2016 మార్చి 18 న కార్మికులకు అనుకూలంగా తీర్పునిచ్చింది. ఈ తీర్పుపై ఎన్ టి సి అప్పిలుకు వెళ్లడంతో కార్మికుల పక్షాన న్యాయవాది సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేశారు. మాడిఫైడ్ వాలంటరీ రిటైర్మెంట్ ఉద్యోగుల సంఘం, కార్మికుల తరఫున న్యాయవాది వాదనలతో ఏకీభవించిన సుప్రీంకోర్టు 318 మంది రిటైర్డ్ ఉద్యోగులు కూడా 200 గజాల స్థలాలు ఇవ్వాలంటూ కూడా, ఎన్ టి సి




అధికారులకు 2021 అక్టోబర్ 26న ఆదేశాలు జారీ చేసింది. 1992-2002 విఆర్ఎస్ కార్మికులకు 200 గజాల ఇళ్ల స్థలం కేటాయించాలి. 2002 సంవత్సరంలో మిల్లు మూతపడే సమయానికి ముందు పదవి విరమణ పొందిన విఆర్ఎస్ కార్మికులకు కూడా 200 గజాల ఇళ్ల స్థలం ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో విట్ పిటిషన్ దాఖలు చేసి ఆజంజాహి మిల్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున న్యాయ పోరాటం చేస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కుడికాల కుమారస్వామి జన్ను రమేష్ లు తెలిపారు. మిల్లు యాజమాన్యం స్వార్థపూరిత తప్పుడు నిర్ణయాల కారణంగా 1992 నుంచి 2002 వరకు వీఆర్ఎస్ తీసుకున్న కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని, నిజాయితీగా పనిచేసిన కార్మికులకు సరైన ప్రతిఫలాలు అందలేదని, ఆ ఫలితంగానే నేడు 150 మంది వీఆర్ఎస్ కార్మికులు దీనస్థితిలో దుర్భర జీవితాలను కడుతున్నారని, తీవ్ర మనోవేదనకు గురైన కొందరు కార్మికులు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లకు అనుకూలంగా న్యాయ స్థానంలో తీర్పు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కోశాధికారి పాండవుల సమ్మయ్య, ఈసీ నెంబర్లు తౌటం రమేష్, సంజీవ్, సుమారు 50 మంది వీఆర్ఎస్ కార్మికులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

**వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం శ్రీ ప్రసిద్ధ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పూజానంతరం అర్చకులు సత్యం ఆది శ్రీనివాస్ కు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేశారు.



# పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన

**మాజీ ముఖ్యమంత్రి బి.ఆర్. ఎస్ అధినేత కేసీఆర్.**

**2.25 కోట్లు సాయం అందజేత.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ఇటీవల మరణించిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరామర్శించారు. సుదర్శన్ రెడ్డి స్వగ్రామం వరంగల్ జిల్లా నల్లబెల్లికి వెళ్లిన కేసీఆర్, దశదిన కర్మ కార్యక్రమానికి హాజరయ్యారు. సుదర్శన్ రెడ్డి ఇంట్లో 40 నిమిషాల పాటు గడిపారు. సుదర్శన్ రెడ్డి మరణంపై ఆవేదన వ్యక్తం చేసిన కేసీఆర్, పెద్ది సుదర్శన్ రెడ్డితో తన అనుబంధం గుర్తుచేసుకొని భావోద్వేగానికి గురయ్యారు. సుదర్శన్ రెడ్డి ఉద్యమ ఘట్టాల ఫొటోలు చూస్తూ జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. సుదర్శన్ రెడ్డి అత్యంత సాదాసీదా జీవితం గడిపారన్నారు. పెద్ది కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్న కేసీఆర్, పార్టీ తరఫున రూ.2.25 కోట్లను అందించారు. కేసీఆర్ రాక సందర్భంగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో నల్లబెల్లి గ్రామం జనసంద్రంగా మారింది. జోహార్ పెద్ది సుదర్శన్ రెడ్డి, జై కేసీఆర్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు.



## ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు ను కాపాడుకోవాలి

వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ మంత్రి కొండా సురేఖ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆదేశాల మేరకు 27 వ డివిజన్లో యాకుపుర దయానంద్ కాలనీ అబ్బనీ కుంట 27వ డివిజన్లో ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం కొనసాగుతున్న తీరును వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ పర్యవేక్షించారు. అనంతరం వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఓటు హక్కు ఎంతో విలువైనది. దీనిని కాపాడుకోవడం ప్రతిఒక్కరి భాద్యత. భారత ఎన్నికల సంఘశీ ప్రవేశపెట్టిన "ప్రతేక ఓటరు సమగ్ర సవరణ" కార్యక్రమంలో అందరూ పాల్గొని తమ ఓటు కోల్పోకుండా ఏనుమరేషన్ ఫారాలు వ్రాసి ఇవ్వాలని. కొత్తగా ఓటు హక్కు పొందేవారు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, పేర్లు మార్చుకోనుటకు, చిరునామా మార్చుకొనుటకు, తప్పులు సవరించుకొనుటకు అవకాశం ఉందని. తొందరపడి షిఫ్టింగ్ చేసినవారు ఇంతకుముందు ఎక్కడైతే ఉన్నారో అక్కడే మార్చుకొనుటకు ఈనెల 10వ తారీఖు వరకు అవకాశం ఉందని ఒక్కరోజు టైం ఉందని ఈ యొక్క సదవకాశాన్ని ఓటర్లు వినియోగించుకోవాలని కోరారు వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ప్రతిఒక్క కాంగ్రెస్ బూత్ ఏజెంట్లు నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొని బి. ఎల్.ఓ లకు సహకరించాలని ఓటర్ల నుండి ఎనుమరేషన్ ఫారాలు తప్పకుండా సమర్పించే విధంగా చూసుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో యాకుపుర మజీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ యూసుఫ్ అలీ 27వ డివిజన్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ కాంగ్రెస్ నాయకులు జంగం ప్రభాకర్ దౌడు నాగరాజ్ మహమ్మద్ యాకూబ్ పాషా మహమ్మద్ షమీం షేక్ షకీల్ ఇమ్రాన్ మైనార్టీ మహిళా నాయకురాలు మహమ్మద్ నయీమా ఆసియా 27 డివిజన్ బూత్ లెవెల్ ఆఫీసర్ కందకట్ల బిక్షపతి రెవెన్యూ ఆఫీసర్లు బి ఎల్ ఎ లు తదితరులు పాల్గొన్నారు.



## పరకాలలో 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ విజయవంతం చేయాలి

బూత్ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి.

కమిట్‌మెంట్‌తో కూడిన ఆర్గనైజేషన్‌తో సభను విజయవంతం చేద్దాం.

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.

ఆత్మకూరు మండల కేంద్రంలోని జి.ఎస్.ఆర్. గార్డెన్స్‌లో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇంచార్జిలు, బి ఎల్ ఏ లు, సర్పంచులు, గ్రామ పార్టీ కొత్త, పాత అధ్యక్షులు, కాంటెస్టెంట్ సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ పిఎసిఎస్ చైర్మన్లు, సీనియర్ నాయకులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 16వ తేదీన పరకాల పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభను అత్యంత విజయవంతం చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు. బూత్ లెవెల్ నుంచి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి, ప్రజలను పెద్ద ఎత్తున సభకు తరలించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. కమిట్‌మెంట్‌తో కూడిన బలమైన ఆర్గనైజేషన్‌తో ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో సమన్వయంతో పనిచేస్తే సభ చారిత్రాత్మక విజయాన్ని సాధిస్తుందని అన్నారు. సభ ఏర్పాట్లు, ప్రజల రవాణా, ప్రచార కార్యక్రమాలు, బాధ్యతల కేటాయింపు తదితర అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.



## 27 వ డివిజన్ లో రాహుల్ గాంధీ ఛత్రోన్ కి గుంజ్ కార్యక్రమం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 27వ డివిజన్ లో వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ ఛత్రోన్ కీ గుంజ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొరివి పరమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, ఇంచార్జి లు ఖాలీద్ భాయ్, రోషిని ఆదేశాల వరంగల్ జిల్లా వరంగల్ తూర్పు నియోజకవర్గం ఖిలా వరంగల్ మండల పరిధిలో యాకుబ్ పూర్ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ కాలేజీ అఫ్ ఎక్సలెన్స్ బాయ్స్ కాలేజీ లో చాత్రోన్ కి గుంజ్ కార్యక్రమం పై యువత కు అవగాహన కార్యక్రమం గురించి వివరిస్తూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా విద్యార్థులు యువతతో మమేకమై విద్యా ఉపాధి, పేపర్ లీకేజీలు నియామక పరీక్షల్లో జాప్యం వంటి సమస్యలపై చర్చిస్తూ యువత డేటాను ఎలా అమ్ముతున్నారో ఉపాధి మార్గంలో ఎలా మూసి వేస్తున్నారో నిరంతరం లేవనెత్తుతూ యువతలో చైతన్యం కల్పిస్తున్నారని అన్నారు. ఇదే చాత్రోన్ కీ గంజ్ కార్యక్రమ ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్,స్థానిక కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# వరంగల్ జ్ఞాపకాలు పోలీసింగ్‌కు కొత్త సవాళ్లు

నక్సలిజం నుంచి సైబర్ నేరాల వరకు పోలీసింగ్‌లో భారీ మార్పు.

మౌలిక పోలీసింగ్‌పైనే ప్రధాన దృష్టి.

డ్రగ్స్, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి.

డిజిపి సి.వి ఆనంద్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.






ఒకప్పుడు నక్సలిజం పోలీసింగ్‌లో అతిపెద్ద సవాలైతే, ఇప్పుడు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, ఆర్థిక నేరాలు, రోడ్డు భద్రత ప్రధాన సవాళ్లుగా మారాయని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ పేర్కొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పనితీరును ఆదివారం సమీక్షించిన ఆయన, పోలీసింగ్‌లో సాంకేతికత ఎంత కీలకమైనా మౌలిక పోలీసింగ్‌ను విస్మరిం చరాదని అధికారులకు సూచిం చారు. జిల్లాలోని ఎన్ఐటీలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (౧+జూదీ), టీ-స్పార్క్, సీఐడీ అధికారులు సైబర్ నేరాల ధోరణులు, దర్యాప్తు విధానాలు, నూతన సాంకేతిక వ్యవస్థలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. వరంగల్‌తో విడదీయరాని అనుబంధం తన ఐపీఎస్ ఉద్యోగ జీవితం వరంగల్‌లో జిల్లా శిక్షణతో ప్రారంభమైందని, అనంతరం వరంగల్ రూరల్ ఎస్పీగా పనిచేసిన రోజులు మరువలేనివని డీజీపీ గుర్తుచేసుకున్నారు. నక్సలిజం తీవ్రంగా ఉన్న రోజుల్లో ప్రతి రోజు ప్రమాదకరంగా ఉండేది . ల్యాండ్‌మైన్ పేలుళ్లు, దాడుల మధ్య పోలీసులు విధులు నిర్వర్తించే వారమని గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో నేడు నెలకొన్న శాంతిభద్రతలు పోలీసు అమరుల త్యాగాల ఫలితమేనని పేర్కొన్నారు. సైబర్ మోసాలతో రూ. 1,700 కోట్ల నష్టంగత ఏడాది తెలంగాణలో సైబర్ నేరాల వల్ల ప్రజలు సుమారు రూ. 1,700 కోట్లు కోల్పోయారని డీజీపీ వెల్లడించారు. మోసపోయిన వెంటనే ఫిర్యాదు చేయకపోవడం వల్ల డబ్బు రికవరీ అవకాశాలు తగ్గుతున్నాయని చెప్పారు. అధిక లాభాల పేరుతో జరిగే పెట్టుబడి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణలో దేశంలోనే అగ్రస్థానం. సైబర్ నేరాల నియంత్రణలో ప్రధానమంత్రి ప్రగతి సమీక్షలో తెలంగాణకు దేశంలోనే తొలి స్థానం లభించిందని డీజీపీ తెలిపారు. సాంకేతికతను సమర్థంగా వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. మౌలిక పోలీసింగ్‌కే ప్రాధాన్యం. సాంకేతికత పోలీసింగ్‌కు తోడ్పాటే కానీ ప్రత్యామ్నాయం కాదని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులను వెంటనే స్వీకరించి పరిష్కరించాలని, దర్యాప్తులు, కోర్టు కేసుల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. డీసీపీలు, ఏసీపీలు, డీఎస్పీలు క్షేత్రస్థాయిలో ఎక్కువ సమయం గడుపుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. యువత, చిన్నారులను లక్ష్యంగా డ్రగ్స్. చాక్లెట్లు రూపంలో చిన్నారులను మాదకద్రవ్యాలకు అలవాటు చేసే ప్రయత్నాలు ఆందోళనకరమని డీజీపీ అన్నారు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ నివారణలో విద్యాసంస్థలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. 20 శాతం ఖాళీలతో కమిషనరేట్ వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజెంటేషన్‌లో కమిషనరేట్ పరిధిలో 50 పోలీస్ స్టేషన్లు ఉన్నాయని, 3,758 మంజూరైన పోస్టుల్లో 2,976 మంది మాత్రమే విధుల్లో ఉండగా 782 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. నేరాల నమోదు సుమారు 10 శాతం పెరిగినట్లు తెలిపారు. రైళ్లలో వచ్చి నేరాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాలు బీహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల నుంచి రైళ్లలో వచ్చి వరంగల్, కాజీపేట కేంద్రంగా చైన్‌స్నాచింగ్, బైక్ చోరీలకు పాల్పడి వెంటనే వెళ్లిపోతున్న ముఠాలపై ప్రత్యేక నిఘా పెట్టామని కమిషనర్ వివరించారు. చీూ+=×ణ సహకారంతో సమాచార మార్పిడి, నిఘా వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. 'నేను సైతం'కు డీజీపీ ప్రశంసలు ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు చేపట్టిన 'నేను సైతం' కార్యక్రమాన్ని డీజీపీ అభినందించారు. ముఖ్యంగా నల్లబెల్లి, పర్వతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన చర్యలను ప్రశంసించారు. పెరుగుతున్న దోపిడీలు, సైబర్ కేసులు దోపిడీ కేసులు 7 నుంచి 18కు, తాజాగా 29కు పెరుగుదల. సైబర్ మోసాల కేసులు 25 నుంచి 59కు, 2026 జనవరి-జూలైలోనే 119 కేసులు నమోదు. ఉద్యోగాల పేరుతో మోసాల కేసులు 40 నమోదయ్యాయి. ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS)కు సంబంధించిన 117 కేసులు నమోదు అయ్యాయి. సాంకేతిక ఆధారిత పోలీసిం గ్‌ను మరింత విస్తరించి ప్రజల భద్రతను బలోపేతం చేయాలని డీజీపీ అధికారులను ఆదేశించారు.

# పాలకుల నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

పార్టీ నిర్మాణాన్ని బలవపితం చేయాలి.

ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నియంతృత్వ విధానాలను నిరసిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాలను నిర్మించాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. ఆదివారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య వరంగల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ నర్ర ప్రతాప్ అధ్యక్షతన వరంగల్ లోని జిల్లా పార్టీ కార్యాలయం ఓంకార్ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ నిరుద్యోగాన్ని ఆత్మహత్యలను పేదరికాన్ని పెంచి పోషిస్తున్నదని ఈ క్రమంలో కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గాలకు విదేశీయులకు అనుకూలంగా విధానాలను రూపొందించి అమెరికా లాంటి దేశాలకు దాసోహం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను నియంత్రించడంలో విఫలం చెందిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెడుతున్న అప్పుల భారం పెరుగుతుందే తప్ప ప్రజలకు కనీస అవసరాలు మెరుగు పడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎక్కడికక్కడ ప్రజా ఉద్యమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలకు వ్యతిరేకంగా రైతు కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 8న జైలు భరో ఆందోళనలను, ఆగస్టు 16న జరిగే జిల్లా ఏకికరణ నిర్మాణ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబా బాబురావు, వంగల రాగసుధ, మాలోతు సాగర్,ముక్కెర రామస్వామి, సుంచు జగదీశ్వర్, కనకం సంధ్య, నాగెల్లి కొమురయ్య,సింగతీ మల్లికార్జున్, జిల్లా నాయకులు గణిపాక ఓదెలు, కేశెట్టి సదానందం, ఎగ్గని మల్లికార్జున్, మాలి ప్రభాకర్,అప్పనపు నరసయ్య, ఐతం నాగేష్, ఆలతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షునిగా సబ్బాని కృష్ణ హరి, కార్యదర్శిగా గుర్రపు నరసింహస్వామి ఎన్నిక





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం 2026-29గాను నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షులు సబ్బని కృష్ణ హరి, ప్రధాన కార్యదర్శి గా గుర్రపు నరసింహస్వామి, కోశాధికారి అల్వాల గోపాల్, ఉపాధ్యక్షులు అల్వాల సతీష్,దూస వెంకటస్వామి పడిగే శ్రీనివాస్, కైరంకొండ రమేష్, సహాయ కార్యదర్శులుగా నక్క శ్రీనివాస్, బండమీది రాజేశం, జోర్రిగల నరసయ్య,మామిడాల వెంకటస్వామి లు లను ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలలో 899 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. ఎన్నికైన పద్మశాలి సంఘ కార్యవర్గమునకు శుభాకాంక్షలు తెలిపిన సభ్యులు.ఓటు వేసిన సభ్యులందరికీ,ఎన్నికల సిబ్బందికి, ఎన్నికల అధికారి సిద్ది రాములు కు ఎన్నికల కమిటీ ధన్యవాదాలు తెలపారు.

# కె.ఆర్. పురం ఐటీడీఏ ఆవరణలో ఘనంగా ఆదివాసీ దినోత్సవ వేడుకలు





## పాల్గొన్న ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**బుట్టాయగూడెం, ఆగస్టు 09 నీలగిరి వార్త::**

ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం కె.ఆర్. పురం ఐటీడీఏ కాంప్లెక్స్ ఆవరణలో ఆదివాసీ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ మరియు పోలవరం నియోజక వర్గం ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు, పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. కార్యక్రమ ప్రారంభంలో భాగంగా నాయకులు ముందుగా ఆదివాసీ పోరాట యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, అనంతరం గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే కళారూపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఆదివాసీల ఆర్థిక అభ్యున్నతికి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతో కట్టుబడి ఉందని స్పష్టం చేస్తూ, ట్రైకార్ ద్వారా గిరిజన యువతకు స్వయం ఉపాధి అవకాశాలు, సబ్సిడీ రుణాలు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అలాగే శాసన సభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి, ఆదివాసీల హక్కుల పరిరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన విద్య, నాణ్యమైన వైద్యం, తాగునీరు మరియు రోడ్డు వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఐటీడీఏ ద్వారా అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రతి గిరిజన కుటుంబానికి చేరవేస్తామని భరోసా ఇచ్చారు. ఈ వేడుకల్లో భాగంగా గిరిజన కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ ధింసా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు మరియు అధిక సంఖ్యలో ఆదివాసీ ప్రజలు, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా

# ఆధ్యాత్మికతతోనే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం :...

## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

## సంప్రదాయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత

**నీలగిరి వార్త::**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని నందిగామ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ పట్టణం గీత మందిర్ సెంటర్ వద్ద ఉన్న శ్రీ సత్యసాయి మందిరంలో నిర్వహించిన ఆషాఢ మాస సారె కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, సత్యసాయి కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని మహిళలతో కలిసి సారె కార్యక్రమాన్ని నిర్వహించారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఆచారాలను పరిరక్షిస్తూ వాటి విశిష్టతను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యంగా మహిళలు నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలు కుటుంబాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యతను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. భక్తి, సేవ, మానవత్వం అనే విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. నందిగామ నియోజకవర్గంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు, కూటమి నేతలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కృష్ణాపురం తండాలో అట్టహాసంగా ప్రపంచ గిరిజన దినోత్సవ వేడుకలు..

## పోలవరం ప్రాజెక్టుకు కోరుకొండ సుబ్బారెడ్డి పేరు పెట్టాలని డిమాండ్

**నీలగిరి వార్త:**

ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలం కృష్ణాపురం గ్రామంలో బంజారా భజరంగీ, బేరీ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా హనుమాన్ జెండాను భూక్యా శ్రీనివాస్ ఆవిష్కరించగా, గిరిజన జెండాను భూక్యా రామకృష్ణ, లావుడియా దుర్గారావు ఆవిష్కరించారు. సామాజిక సేవకులు సయ్యద్ నాసర్ పాషా ఆర్థిక సహకారంతో మాజీ సర్పంచ్ జరభల పూర్ణయ్య చేతులమీదుగా పేద మహిళలకు అన్నం ప్లేట్లు పంపిణీ చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షులు జరభల చందా నాయక్ మొక్కలు నాటగా, సోషల్ మీడియా కన్వీనర్ లావుడియా నాగేంద్ర చేస్తున్న సేవలను గుర్తించి సంఘం తరుపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణు గోపాల్ మాట్లాడుతూ, గిరిజనుల త్యాగాలపై నిర్మాణం అవుతున్న పోలవరం ప్రాజెక్టుకు, 1857 తిరుగుబాటు సమయంలో గోదావరి ఏజెన్సీ ప్రాంతంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భీకర గెరిల్లా పోరాటానికి నాయకత్వం వహించిన స్వాతంత్ర్య పోరాట యోధుడు, గిరిజన రాజ్య పాలకుడు కోరుకొండ సుబ్బారెడ్డి పేరును పెట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. జిల్లా యువజన నాయకుడు భూక్యా సురేష్ నాయక్ మాట్లాడుతూ, గిరిజన జాతులైన కోయ, లంబాడీ, యానాది, చెంచులు, ఎరుకలు విశిష్టమైన, విభిన్నమైన భాషా, సంస్కృతి కలిగినవారని, ఈ జాతుల సంస్కృతి పరిరక్షణ కోసం గిరిజన తండాలు, గూడెంలలో ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో తెలుగు, ఆంగ్లంతో పాటు గిరిజన భాషలను బోధించాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల కార్మిక విభాగం కన్వీనర్ జరభల రామకృష్ణ మాట్లాడుతూ, మైదాన ప్రాంతాల్లోని గిరిజన ప్రజలు



అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, వీరి అభివృద్ధి కోసం చింతలపూడి కేంద్రంగా మినీ ఐ.టి.డి.ఎ. ను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా యువజన నాయకులు లావుడియా కోటేశ్వరావు మాట్లాడు తూ, గిరిజన తండాల్లో రహదారులు, మంచి నీరు, డ్రైనేజి సౌకర్యాలను మెరుగుపరిచి మెరుగైన విద్య, వైద్యాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ మహిళాధ్యక్షురాలు వడిత్య పార్వతి, పింగుల మధు, కొరివి శేషరావు, కమిటీ నాయకులు జరబల యుగంధర్, భూక్యా దుర్గారావు, భూక్యా పోతురాజు, ధరవాత్ కిషోర్, బోడ కోటి, భూక్యా అశోక్ కుమార్, ధరావత్ శంకర్, జరబల సాయి, భూక్యా నాగరాజు, భూక్యా వెంకటి, లావుడియా శ్రీను, అనుబంధ విభాగ కమిటీ నాయకులు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పూసం అంజిబాబు ఆధ్వర్యంలో రామామ్మగూడెంలో ఘనంగా వేడుకలు

**నీలగిరి వార్త:**

ఏలూరు జిల్లా, టీ నరసాపురం మండలం, రామామ్మగూడెం గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని పూసం అంజిబాబు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించారు. గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం మరియు స్వేచ్ఛ కోసం పోరాడిన మహనీయుడు, అజేయ గిరిజన విప్లవ యోధుడు కొమురం భీమ్ విగ్రహాన్ని ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గ్రామంలో ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని, కొమురం భీమ్ విగ్రహానికి పూలదండలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామమంతా గిరిజన సంస్కృతి, కొమురం భీమ్ ఆశయాల నామస్మరణతో మార్మోగింది. ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ చారిత్రాత్మక వేడుకల్లో పలువురు ప్రముఖులు స్వయంగా పాల్గొని కొమురం భీమ్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, ఏఎంసీ చైర్మన్ పోట్టా రామారావు, కాల్నిడి రాంబాబు, బచ్చుల వెంకటేష్, సాధనాలు బూసిబాబు, తాటి రాము, కాకి రాజులు, కుంజా ప్రసాద్,పింగుల మధు, సామాజిక కార్యకర్త నాజీర్ బాషా,చింత క్రాంతికుమార్,రమేష్ వర్మ , ఎర్రిచర్ల వీరయ్య, మద్ది రామయ్య తదితరులు పాల్గొన్నారు. పూసం అంజిబాబు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక గ్రామస్తులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. “కొమురం భీమ్ అమర్ రహే”, “ఆదివాసీల ఐక్యత వర్ధిల్లాలి” అంటూ చేసిన నినాదాలతో ప్రాంగణమంతా మార్మోగింది. ఈ వేడుకలను విజయవంతం చేయడంలో కృషి చేసిన ప్రతి ఒక్కరికీ మరియు నిర్వాహకులకు గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.



# దెందులూరు సోమవరపాడులో నూతన మదర్సా మస్జిద్ ప్రారంభోత్సవం..





# ఘనంగా హాజరైన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**నీలగిరి వార్త:**

ఏలూరు జిల్లా దెందులూరు మండలం సోమవరపాడు వద్ద ‘జామియా అబుల్ హసన్’ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మదర్సా మస్జిద్ ప్రారంభోత్సవ వేడుకలను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ముస్లిం మత పెద్దలకు, చిన్నారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మాజీ శాసనమండలి చైర్మన్, మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు షరీఫ్‌ను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. మదర్సా మస్జిద్ వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేకు సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులు గులాబీ పూలు అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ముస్లిం మత పెద్దలు, మదర్సా నిర్వాహకులు చింతమనేని ప్రభాకర్‌ను ఘనంగా శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేశారు. అలాగే, మదర్సా ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ.. దేశ సమగ్రత, అభివృద్ధి మరియు సామాజిక ప్రగతికి విలువలతో కూడిన జీవన విధానం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అటువంటి ఉన్నత విలువలను, మంచి వ్యక్తిత్వాన్ని చిన్నారులకు బాల్యం నుంచే అందించేలా ప్రతి విద్యా సంస్థ చొరవ చూపాలని సూచించారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తూ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. మదర్సా మస్జిద్ ద్వారా చేపట్టే చిన్నారుల సంక్షేమ కార్యకలాపాలకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని హామీనిచ్చారు. అలాగే ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, ముస్లిం మత పెద్దలు, మదర్సా నిర్వాహకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జీలుగుమిల్లిలో మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో నేడు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ స్థాయి నిరసన ర్యాలీ!

## ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరభేరి.. భారీగా తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే పిలుపు!

**నీలగిరి వార్త:**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పోలవరం నియోజకవర్గ సమన్వయకర్త తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో ఈ రోజు అనగా సోమవారం (ఆగస్టు 10న) జీలుగుమిల్లి పట్టణంలో భారీ నియోజకవర్గ స్థాయి నిరసన ర్యాలీ జరగనుంది. ప్రజల సమస్యలను గాలికొదిలేసిన ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు చేపట్టే ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ శ్రేణులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వాన్ని నిలదీస్తున్న ప్రధాన డిమాండ్లలో భాగంగా, డీఎస్సీ--2025 పరీక్షల్లో జరిగిన భారీ అక్రమాలు మరియు అవకతవకలపై ప్రభుత్వం వెంటనే సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేయనున్నారు. ఈ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, పేద విద్యార్థుల చదువులకు అడ్డుపడుతున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరనున్నారు. అలాగే, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి నిరుద్యోగికి నెలకు రూ. 3,000 నిరుద్యోగ భృతిని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందోళన నిరసన ప్రదర్శన కొనసాగుతుంది. ఈ నిరసన ర్యాలీకి పోలవరం నియోజకవర్గంలోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ వార్డు మెంబర్లు, అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు అందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రభుత్వాన్ని నిలదీసే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము

# మంథనిలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఐక్యంగా ముందుకు సాగాలి....**

**నీలగిరి వార్త పతినిధి**



ఆర్మూర్ మండలం మంథని గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివాసీ నాయకపోడ్ కులస్తుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు, గ్రామస్తులు, యువత కలిసి జెండాను ఆవిష్కరించి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగాముందుకు సాగాలనిపిలుపునిచ్చారుపూర్వీకులు హక్కుల కోసం చేసిన పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఆదివాసీలజీవనాధారమైన "జల్.. జంగల్.. జమీన్" హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఆదివాసీ సంస్కృతి,సంప్రదాయాలుఆచారాలను కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకపోడ్ కులస్తులు, గ్రామస్తులు, యువత తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఆదివాసీల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలి మొగిలి సుదర్శన్

**ఆలూర్‌లో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు...**

**నీలగిరి వార్త పతినిధి**

ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలూర్ మండల కేంద్రంలో ఆదివాసీ నాయకపోడ్ కుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించి, ఆదివాసీ సమాజ అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుల సేవలనుస్మరించుకున్నారు. జల్--జంగల్--జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల సాధనకు నిరంతరం కృషి చేయాలని నాయకులు సూచించారు. ఆదివాసీల సంస్కృతి,సంప్రదాయాలు, ఆచారాలను భావితరాలకు అందించడంతో పాటు, యువత విద్య, ఉద్యోగ, సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించేలా ప్రతి ఒక్కరూప్రోత్సహించాలన్నారు.ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని, హక్కుల పరిరక్షణకు ఐక్యతే ప్రధాన బలమని పేర్కొన్నారు. ఆదివాసీల అభ్యున్నతికి ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్కెర విజయ్, సంఘం అధ్యక్షులు గాండ్ల రాంచందర్, వార్డు సభ్యుడు రాజుల సాయిలు,మొగిలి సుదర్శన్, మంతెన భూమన్న, ఇంగు ముత్తన్న , పుట్ట కిరణ్, అశోక్, పుట్ట చిన్న మల్లయ్య తో పాటు ఆదివాసీ నాయకపోడ్ కుల సంఘ సభ్యులు, యువత, పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో

**హనుమాన్ ఆలయంలో స్వచ్ఛ భారత్.....**

**నీలగిరి వార్త పతినిధి**

ఆర్మూర్ పట్టణంలోని జిరాయత్ నగర్లోని హనుమాన్ ఆలయం ఆవరణలో ఆదివారం స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పెరిగిన పిచ్చిమొక్కలు, చెత్తచెదారాన్ని తొలగించారు. అలాగే ఆలయ కమ్యూనిటీ హాల్ ఆవరణను శుభ్రం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంబల్ల తిరుపతి మాట్లాడుతూ ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మా కాలనిలోని హనుమాన్ ఆలయంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన మున్సిపల్ చైర్పర్సన్ గోనె లహరి రఘు, స్థానిక కౌన్సిలర్ నాగేంద్రకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఒక గంట నినాదంతో పట్టణంలోని గుడులు, బడులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ స్వచ్ఛకార్యక్రమాన్ని గత 66 వారాలుగా నిర్వహిస్తున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రతే మా లక్ష్యమని దీనికోసం ఈ కార్యక్రమాన్నినిర్విరామంగా కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గోనె లహరి రఘు, స్థానిక కౌన్సిలర్ నాగేంద్ర, సామాజిక సేవకుడు తులసి, స్థానికులు రవీందర్, భాస్కర్, రాజేందర్, రమేష్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుంకె నిశాంత్, బొగడమీది ప్రశాంత్, గణేష్, రాహుల్ రాజ్, రిపోర్టర్ రమేష్, కృషివర్ధన్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.





# దేశ ప్రధాని మోడీ ని అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలని సిఐకి ఫిర్యాదు

**ఆర్మూర్ లో కేంద్ర ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకపోతున్న పార్టీలు...**

**గతంలో అధికారంలో ఉన్న పార్టీ కూడా ప్రజలను మోసం చేసిందని వెల్లడి...**

**ఫిర్యాదు పై వెంటనే స్పందించకపోతే జిల్లా వ్యాప్తంగా రాస్తారోకో ధర్నాలు నిర్వహిస్తామని బీజేవైఎం నాయకులు వెల్లడి...**

**నీలగిరి వార్త పతినిధి**

ఆర్మూర్ పట్టణ బీజేవైఎం ఆధ్వర్యంలో ఆర్మూర్ సీఐ సత్యనారాయణ గౌడ్ కి ఫిర్యాదు చేయడం జరిగింది భారతీయ జనతా యువమోర్చా పట్టణ అధ్యక్షులు ఎం ఉదయ్ గౌడ్ మాట్లాడుతూ నిన్నటి రోజు మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ ని బస్టాండ్ మరియు పబ్లిక్ ప్లేసుల్లో అసభ్య పదజాలం ఉన్న నరేంద్ర మోడీ విద్యార్థులను చంపారు అని మోడీ గారిని గన్ సే ఆటో పోస్టర్ లను స్కాంగ్రెస్ వాలు అతికించడని నిరసిస్తూ ఈ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కి 30 నెలలు అవుతుంది ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి న ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పడి 30 నెలలైనా విద్యాశాఖ మంత్రిని నియమించలేని రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ పోస్టల్ అతికించండి తెలంగాణలో 420 హామీలు నెరవేర్చనందుకు భారతీయ జనతా యువమోర్చా ఆర్మూర్ పట్టణ శాఖ కాంగ్రెస్ వాళ్లకి హెచ్చరిస్తుంది ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకులు కలిగోట ప్రశాంత్ ప్రధాన కార్యదర్శిలు పి భరత్ జి మధు ఉపఅధ్యక్షులు వై వంశీ ఏ మనీష్ సుజన్ కార్యదర్శి శ్రీకాంత్ ధనంజయ్ బీజేవైఎం నాయకులు పాల్గొన్నార



# పెర్కిట్ కాంతి గంగారెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

**త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన మాజీ ఎమ్మెల్యే..**

**ఆర్మూర్ బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు పూజ నరేందర్ ,**

**పెర్కిట్ మాజీ సొసైటీ చైర్మన్ నచ్చు చిన్న రెడ్డి, అల్లూరి గంగారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...**

**నీలగిరి వార్త పతినిధి :**

ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ కాంతి విద్యాసంస్థల చైర్మన్ కాంతి గంగారెడ్డిని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు ఆశన్నగారి జీవన్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల కాంతి గంగారెడ్డి కాలికి తీవ్ర గాయం కావడంతో ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న జీవన్‌రెడ్డి ఆయన నివాసానికి వెళ్లారు.ఈ సందర్భంగా కాంతి గంగారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జీవన్‌రెడ్డి, కాలికి ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనల మేరకు తగినంత విశ్రాంతి తీసుకోవాలనిసూచించారు.జీవన్‌రెడ్డితో పాటు పెర్కిట్ మాజీ సొసైటీ చైర్మన్ నచ్చు చిన్నారెడ్డి, అల్లూరి గంగారెడ్డి, చిన్నకాపు రవి, బీఆర్ఎస్ ఆర్మూర్ పట్టణ శాఖ అధ్యక్షుడు పూజా నరేందర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# ప్రజాస్వామ్యంలో ఎంతటి వారైనా మెడలు వంచక తప్పదు

**టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడి**

**క్విట్ ఇండియా గొప్పతనాన్ని యువతరం తెలుసుకోవాల్సి ఉందని వెల్లడి**

**తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వెల్లడి...**

**నీలగిరి వార్త పతినిధి**

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో క్విట్ ఇండియా కీలక ఘట్టమని అభివర్ణించారు.ఆదివారం నాంపల్లిలోని గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఆగస్టు 8వ తేదీన మహాత్మా గాంధీ ఇచ్చిన పిలుపుతో యావత్ భారతదేశం కదం తొక్కిందని గుర్తు చేశారు.మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూతోపాటు సుభాష్ చంద్రబోస్.. ఈ క్విట్ ఇండియా ఉద్యమానికి స్ఫూర్తి అని తెలంగాణ పీసీసీ చీఫ్ గుర్తు చేశారు. బ్రిటిష్ వాళ్లు భారత్ విడిచి వెళ్ళిపోవడానికి ఈ ఉద్యమమే ప్రధాన కారణమని వివరించారు. కేంద్రం మొండి వైఖరికి వ్యతిరేకంగా జెన్ జీ ఉద్యమం చేపట్టిందని తెలిపారు. క్విట్ ఇండియా ఉద్యమం గురించి తెలుసుకోవాలని జెన్ జీ ఉద్యమ వీరులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వేలాది మంది సర్వం కోల్పోయి ప్రాణత్యాగాలు చేస్తేనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని గుర్తు చేశారు.అయితే ప్రస్తుతం దేశంలో మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని నెహ్రూను మరిపించే ప్రయత్నం జరుగుతుందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సర్దార్ పటేల్‌ను బీజేపీ సొంతం చేసుకునే ప్రయత్నం చేస్తుందని అసహనం వ్యక్తం చేశారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచే వారికి క్విట్ చెప్పాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎంతటి వారైనా మెడలు వంచక తప్పదని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం రావటానికి గల కారణాలను యువత అధ్యయనం చేయాలని అభిప్రాయపడ్డారు.దేశం ఆశ్చర్యం పోయేలా తెలంగాణలో అభివృధి, సంక్షేమంజరుగుతున్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉందని.. ఆ సమయంలో రాష్ట్రాన్ని ఏం ఉద్ధరించలేదని విమర్శించారు. ఉద్యోగాల విషయంలో బీఆర్ఎస్ నేతల చేస్తున్న ప్రగల్భాలు హాస్యాస్పదమని అన్నారు. సద్విమర్శ చేయండి.. అంతే కానీ అసత్యాలు మాట్లాడకండంటూ ప్రతిపక్షాలను తీవ్ర స్వరంతో హెచ్చరించారు.అభివృధి,



సంక్షేమం.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకొస్తుందని ఆయన జోస్యం చెప్పారు. కార్యకర్తల కష్టాన్ని మరిచిపోమని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. సర్ ప్రక్రియలో ఓట్లు తొలగించే కార్యక్రమం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓట్ల తొలగింపును అడ్డుకొని అర్హత కలిగిన ఓటును కాపాడుతున్నామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కుల వివక్ష లేకుండా పోరాటం చేస్తున్నామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

# మహిళలకు ఉచితంగా చీరలు.. ఈసారి కొత్త డిజైన్‌లలో

**తెలంగాణ ఆడపడుచులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉచితంగా చీరలు పంపిణీ....**

**నీలగిరి వార్త పతినిధి**



ఈసారి కొత్త డిజైన్‌లలో తెలంగాణ : మహిళా సంఘాలకు ప్రభుత్వం పంపిణీ చేయనున్న చీరల ఉత్పత్తి వేగంగా కొనసాగుతోంది. మే నెలలో 4.62 కోట్ల మీటర్ల ఉత్పత్తికి ఆర్డర్లు ఇవ్వగా, ఇప్పటివరకు 1.74 కోట్ల మీటర్ల వస్త్రం ఉత్పత్తి పూర్తయింది. ఈసారి నీలం రంగుకు బదులుగా చిలకపచ్చ రంగు చీరలను పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వం రూ.450 కోట్లు కేటాయించగా, రూ.142 కోట్లకు పరిపాలన అనుమతులు ఇచ్చింది. సెప్టెంబరు 20లోగా ఉత్పత్తి పూర్తి చేసి అక్టోబరులో పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఉత్పత్తి ద్వారా రాజన్న సిరిసిల్ల పవర్‌లూమ్, మ్యాక్స్ సంఘాలకు పని లభించడంతో నేతన్నల్లో ఆశలు పెరిగాయి.

# తాడిపూడి ముత్యాలమ్మ తల్లీకి ఆషాఢ సారె

**నీలగిరి వార్త పతినిధి**

తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలోని శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి ఆదివారం ఆషాఢ మాసం సందర్భంగా సంప్రదాయబద్ధంగా ఆషాఢ సారె సమర్పించారు. భక్తులు అమ్మవారికి పట్టు చీర, పసుపు, కుంకుమ, గాజులు, పూలు, పండ్లు తదితర మంగళ ద్రవ్యాలను సమర్పించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహిళలు, యువతులు సంప్రదాయ భక్తి గీతాలకు నృ త్యాలుచేస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొ ల్పారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించ గా, ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలతో సుంద రంగా తీర్చిదిద్దారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామము నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మ వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగిందిఈ కార్యక్రమంలో తాడిపూడి గ్రామ ఆడపడుచులు, భాక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బంగ్లాదేశ్ పర్యటనపై అనిశ్చితి.. కేంద్రం అనుమతి కోరనున్న బీసీసీఐ

భారత్‌లో టీ20 ప్రపంచకప్‌ను బాయ్‌కాట్ చేసిన బంగ్లాదేశ్ తో వన్డే సిరీస్‌పై అనిశ్చితి కొనసాగుతోంది. కొత్తగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ ఆగస్టులోనే టీమిండియా బంగ్లా పర్యటనకు వెళ్లాలి. కానీ, ఇప్పటివరకూ బీసీసీఐ నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ఇరుదేశాల బోర్డుల మధ్య సఖ్యత లేకపోవడం, భద్రతపరమైన ఆందోళనల నేపథ్యంలో కేంద్రం అనుమతి కోరనుంది బీసీసీఐ.బంగ్లాదేశ్ పర్యటన విషయంలో భారత బోర్డు సొంతంగా నిర్ణయం తీసుకోలేదని ఇండియా టుడేతో బీసీసీఐ ప్రతినిధులు చెప్పారు. బంగ్లాలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం ద్వైపాక్షిక సిరీస్ నిర్వహణకు సిద్దంగా ఉన్నందున కేంద్రం అనుమతి తీసుకోవాలని బీసీసీఐ భావిస్తోంది.'బంగ్లాదేశ్ పర్యటన విషయంలో మేము కేంద్రం అనుమతి తీసుకుంటాం. ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చాకే నిర్ణయం ప్రకటిస్తాం. ప్రస్తుత పరిస్థితుల్లో మాకు మేముగా ఏ నిర్ణయం తీసుకోలేం. ఇప్పటివరకూ బంగ్లాదేశ్‌కు టీమిండియాను పంపాలా? వద్దా? అనేదానిపై ఏమీ ఆలోచించలేదు. అయితే.. త్వరలోనే ప్రభుత్వాన్ని సంప్రదిస్తాం. సిరీస్ విషయమై బంగ్లా బోర్డు మాకు లేఖ రాసింది. ఇప్పటికైతే ఇరుదేశాల బోర్డులు నిత్యం టచ్‌లోనే ఉన్నాయి' అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.






## ఆ కుర్రాడి వయసెంతన్నది అనవసరం.. భారత క్రికెట్‌కు దొరికిన ఆణిముత్యం: బ్రెట్ లీ



భారత యువ క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీపై ఆస్ట్రేలియా మాజీ దిగ్గజ పేసర్ బ్రెట్ లీ ప్రశంసల వర్షం కురిపించాడు. వైభవ్ వయసు చుట్టూ జరుగుతున్న చర్చ అనవసరమని, అతనిలో అపారమైన ప్రతిభ ఉందని, భారత క్రికెట్‌కు సుదీర్ఘకాలం సేవలు అందించగలడని అభిప్రాయపడ్డాడు. ఇటీవలే 'బీర్ బైసెప్స్' అనే యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ బ్రెట్ లీ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు."భారత్ బయట, ప్రపంచవ్యాప్తంగా అందరూ వైభవ్ వయసు నిజంగా 15 ఏళ్లేనా? అని చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం ఇదే అతిపెద్ద టాకింగ్ పాయింట్. కానీ, అతడి వయసు ఎంతైతే నాకేంటి? 15 అయినా, 17 లేదా 18 అయినా పర్వాలేదు. ఈ కుర్రాడు అద్భుతంగా క్రికెట్ ఆడగలడు. భారత క్రికెట్‌కు దొరికిన గొప్ప ఆటగాడు. భవిష్యత్తులో అతను మ్షంచాడు. బౌలర్ల పేరు, ప్రతిష్ఠలతో సంబంధం లేకుండా తనదైన శైలిలో భారీ షాట్లతో ాణించకపోయినా, జింబాబ్వే పర్యటనలో అద్భుతంగా పుంజుకుని 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచాడు. ఇది ఎటువంటి ఒత్తిడిలోనైనా రాణించగల అతని సామర్థ్యాన్ని తెలియజేసింది.వైభవ్ బ్యాటింగ్‌లోని పరిణతిని బ్రెట్ లీ ప్రత్యేకంగా ప్రశంసించాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లో అతను చేసిన 97 పరుగుల ఇన్నింగ్స్‌ను గుర్తుచేసుకున్నాడు. "ఆ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్లు నిప్పులు చెరిగే బంతులు వేస్తుంటే, వైభవ్ ఏమాత్రం భయపడకుండా తన ముక్కు మీదుగా హుక్ షాట్లు ఆడాడు" అని కొనియాడాడు. అయితే, ఇంత చిన్న వయసులో అనూహ్యంగా వచ్చిన పేరు ప్రఖ్యాతులు, అంచనాలను తట్టుకుని నిలబడటమే అతడి ముందున్న అతిపెద్ద సవాల్ అని బ్రెట్ లీ అభిప్రాయపడ్డాడు.

## సిరాజ్ హ్యాట్రిక్ సిక్సర్లు.. వామప్ మ్యాచ్‌లో టీమిండియా జయభేరి



శ్రీలంక పర్యటనలో ఉన్న భారత జట్టు వామప్ మ్యాచ్‌లో జయబేరి మోగించింది. దేవ్‌దత్ పడిక్కల్(142 నాటౌట్) భారీ శతకంతో కోలుకున్న టీమిండియా ఆపై ఆల్‌రౌండ్ షోతో ప్రత్యర్థిని వణికించింది. లంక 2006 వద్ద రెండో ఇన్నింగ్స్ డిక్లేర్ చేయగా.. స్వల్ప ఛేదనలో యశస్వీ జైస్వాల్(61), శుభ్‌మన్ గిల్(44)లు మెరిశారు. ఆఖరి ఓవర్లో సిరాజ్(32 నాటౌట్) హ్యాట్రిక్ సిక్సర్లు బాదడంతో 6 వికెట్ల తేడాతో టీమిండియా గెలుపొందింది.మూడు రోజుల వామప్ మ్యాచ్‌లో తొలి రోజు తేలిపోయిన భారత జట్టు అద్భుత విజయం సాధించింది. దేవ్‌దత్ పడిక్కల్(142 నాటౌట్) అజేయ శతకానికి రవీంద్ర జడేజా(61) హాఫ్ సెంచరీ తోడవ్వగా భారీ స్కోర్ కొట్టిన టీమిండియా.. మూడో రోజు 357/6 వద్దే ఇన్నింగ్స్ డిక్లేర్ చేసి.. శ్రీలంకను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. 6 పరుగుల ఆధిక్యంతో ఆట మొదలెట్టిన లంక ఎక్స్ఐ .. 200/6 వద్ద రెండో ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది.లంక నిర్దేశించిన 207 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(61), కెప్టెన్ శుభ్‌మన్ గిల్(44)లు శుభారంభమిచ్చారు. రిషభ్ పంత్(28), ధ్రువ్ జురెల్(17)లు విఫలైమనా.. జడేజా(22), సిరాజ్(32 నాటౌట్)లు బ్యాట్ ఝులిపించారు. దాంతో, గిల్ సేన6 వికెట్ల తేడాతో లంకను చిత్తు చేసింది.

## సాయి సుదర్శన్‌కు గాయం.. సర్ఫరాజ్ ఖాన్‌కు భలే చాన్స్

శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు ఎంపిక చేసిన భారత స్క్వాడ్‌లో మార్పులు చేశారు సెలెక్టర్లు. కుడి కాలి బొటన వేలి గాయం నుంచి కోలుకోని సాయి సుదర్శన్ స్థానంలో సర్ఫరాజ్ ఖాన్ను తీసుకున్నారు. రంజీల్లో టన్నుల కొద్దీ పరుగులు.. ఐపీఎల్ 19వ సీజన్‌లో మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడిన సర్ఫరాజ్‌కు అవకాశమిచ్చారు. ఆగస్టు 15న గాలేలో తొలి టెస్టుకు ముందే ఈ డాషింగ్ బ్యాటర్ స్క్వాడ్‌తో కలువనున్నాడు.భారత టెస్టు స్క్వాడ్‌లోకి సర్ఫరాజ్ ఖాన్ మళ్లీ వచ్చేశాడు. మూడో స్థానంలో ఆడే సాయి సుదర్శన్ సిరీస్ మొత్తానికి దూరమవ్వగా పలువురు పేర్లు పరిశీలనలోకి వచ్చాయి. ప్రధానంగా రుతురాజ్ గైక్వాడ్, తెలుగబ్బాయి షేక్ రషీద్, సర్ఫరాజ్‌ఖాన్‌ల మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. చివరకు రంజీల అనుభవం, గతంలో ఇంగ్లండ్‌పై అర్ధ శతకాలతో ఆకట్టుకున్న సర్ఫరాజ్‌వైపై సెలెక్టర్లు మొగ్గు చూపారు. దులీప్ ట్రోఫీ లో వెస్ట్ జోన్ స్క్వాడ్‌లో ఉన్న అతడు త్వరలోనే భారత స్క్వాడ్‌లో చేరనున్నాడు. భారత్, శ్రీలంక జట్ల మధ్య ఆగస్టు 15న గాలే మైదానంలో మొదటి టెస్టు జరుగనుంది. అనంతరం.. ఆగస్టు 23న రెండో టెస్టు ఉంటుంది.



# సినిమా వార్తలు

## మహేశ్‌బాబు పుట్టినరోజు వేళ శుభాకాంక్షల వెల్లువ.. చిరంజీవి, పవన్, వెంకటేష్ ప్రత్యేక విషెస్




టాలీవుడ్ నవాబ్ స్టార్ మహేశ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా మొత్తం శుభాకాంక్షలతో హోరెత్తుతోంది. ఆగస్టు 9న మహేశ్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని సినీ ప్రముఖులు, అభిమానులు ఆయనకు ప్రత్యేకంగా విషెస్ చెబుతున్నారు. మహేశ్ సినీ ప్రయాణం, సేవా కార్యక్రమాలను గుర్తుచేసుకుంటూ పలువురు స్టార్ హీరోలు ఆయనపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి మహేశ్‌బాబుకు ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మహేశ్ ఎదుగుదలను ఎన్నో ఏళ్లుగా చూస్తూ రావడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని చిరంజీవి పేర్కొన్నారు.భారతీయ సినిమాలో అత్యంత ప్రేమాభిమానాలు పొందుతున్న ప్రముఖ నటుల్లో ఒకరిగా మహేశ్ ఎదగడం గర్వంగా ఉందని అన్నారు. భగవంతుడు ఎల్లప్పుడూ మహేశ్‌ను ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్లు చిరంజీవి తెలిపారు. మరోవైపు మహేశ్‌బాబుకు శుభాకాంక్షలు చెబుతూ పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ కూడా ప్రత్యేక సందేశాన్ని పంచుకుంది. సూపర్‌స్టార్ మహేశ్‌బాబుకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. ఆయనకు మంచి ఆరోగ్యం, సంతోషం, మరెన్నో విజయాలు దక్కాలని ఆకాంక్షించింది. ముఖ్యంగా మహేశ్‌బాబు చేస్తున్న సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా ప్రశంసించారు. చిన్నారులకు సహాయం చేయడంలో ఆయన చూపిస్తున్న నిబద్ధత, మానవతా దృక్పథం ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తోందని పేర్కొన్నారువిక్టరీ వెంకటేష్ కూడా తనదైన శైలిలో మహేశ్‌బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. 'నా చిన్నోడు మహేష్' అంటూ ఆప్యాయంగా సంబోధించిన వెంకటేష్.. మహేశ్ జీవితంలో ఎల్లప్పుడూ ప్రేమ, నవ్వులు నిండాలని ఆకాంక్షించారు. అంతేకాదు, మహేశ్ నటిస్తున్న 'వారణాసి'పై కూడా వెంకటేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమాలో రుద్ర పాత్రలో మహేశ్ రగ్గడ్‌గా, హ్యాండ్సమ్‌గా కనిపిస్తున్నాడని ప్రశంసించారు. వచ్చే ఏడాది 'వారణాసి'తో మహేశ్ ప్రపంచాన్ని ఏలబోతున్నాడని పేర్కొంటూ.




## విజయ్ సేతుపతి 'స్లమ్ డాగ్' నుంచి అదిరిపోయే అప్డేట్.. ఇంటెన్స్ లుక్‌లో టబు

కోలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, టాలీవుడ్ డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్లమ్ డాగ్'పై మరోసారి ఆసక్తి పెరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ ప్రకటించిన సమయంలోనే విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్ కాంబినేషన్ కావడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే సినిమా నిర్మాణం అనుకున్న దానికంటే ఎక్కువ సమయం తీసుకోవడంతో విడుదల ఆలస్యమవుతూ వచ్చింది. కొంతకాలం పాటు చిత్రబృందం నుంచి ఎలాంటి అప్‌డేట్స్ లేకపోవడంతో సినిమాపై చర్చ కూడా తగ్గిపోయింది. తాజాగా మేకర్స్ మళ్లీ ప్రమోషన్ మొదలుపెట్టడంతో 'స్లమ్ డాగ్' మరోసారి వార్తల్లో నిలుస్తోంది.ఈ సినిమా నుంచి తాజాగా సీనియర్ నటి టబుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్న టబును 'గౌరి హెగ్డే' అనే పాత్రలో పరిచయం చేశారు. పోస్టర్‌ను పరిశీలిస్తే టబు పాత్ర సినిమాకు చాలా కీలకంగా ఉండబోతుందనే ఆసక్తి కలుగుతోంది. ఆమె పాత్ర స్వభావం, కథలో ఎలాంటి మలుపులు తీసుకురాబోతుందనే విషయాలను మాత్రం మేకర్స్ ప్రస్తుతానికి సీక్రెట్‌గా ఉంచారు. అంతేకాదు.. టబు పాత్రకు సంబంధించిన గ్లింప్స్‌ను ఆగస్టు 10న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ గ్లింప్స్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది.విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం సాలిడ్ యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. పూరి జగన్నాథ్ సినిమాల్లో కనిపించే మాస్ ఎలిమెంట్స్‌కు విజయ్ సేతుపతి నటన తోడవడంతో ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే మంచి బజ్ ఉంది. ఈ సినిమాను జేబీ మోషన్ పిక్చర్స్, ఛార్మి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.ఇప్పటివరకు ఆలస్యం కారణంగా సైలెంట్‌గా ఉన్న 'స్లమ్ డాగ్' నుంచి వరుస అప్‌డేట్స్ రాబోతున్నట్లు తెలుస్తోంది. టబు గ్లింప్స్‌తో మొదలైన ఈ కొత్త ప్రమోషన్ క్యాంపెయిన్.. రాబోయే రోజుల్లో మరిన్ని ఆసక్తికరమైన అప్డేట్స్‌తో సినిమాపై హైప్‌ను పెంచే అవకాశం ఉంది.


## వైజాగ్ సినీ ప్రియులకు గుడ్ న్యూస్.. విశాఖలో 'ఏఏఏ సినిమాస్'ని ఘనంగా ప్రారంభించిన అల్లు అర్జున్



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన థియేటర్ల వ్యాపారాన్ని మరింత విస్తరిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ నగరమైన విశాఖపట్నంలో అత్యాధునిక హంగులతో కూడిన 'ఏఏఏ సినిమాస్' మల్టీప్లెక్స్‌ను ప్రారంభించారు.వైజాగ్‌లోని ఇనార్బిట్ మాల్ వేదికగా ఏర్పాటు చేసిన ఈ అత్యాధునిక థియేటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఏషియన్ సినిమాస్ తో కలిసి అల్లు అర్జున్ ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకువెళుతున్నారు. ఈ మల్టీప్లెక్స్ విశాఖ సినీ ప్రియులకు ఒక సరికొత్త మరియు ప్రపంచస్థాయి సినిమా అనుభూతిని అందించనుంది. ఇది ఆంధ్రప్రదేశ్లోనే అతిపెద్ద ఎల్ఈడీ సినిమా స్క్రీన్ అని తెలుస్తుంది. భారతదేశంలోనే మొట్టమొదటి ఎల్ఈడీ ప్రొజెక్షన్ క్యూ-లక్సన్ స్క్రీన్‌ను ఇందులో అమర్చారు. మొత్తం 8 స్క్రీన్లతో, 1,556 సీటింగ్ సామర్థ్యంతో పాటు విఐపి అతిథుల కోసం ప్రత్యేకంగా 'ఐకాన్ స్టార్ లాంజ్' మరియు '82 లాంజ్'లను ఏర్పాటు చేశారు.

## వీసా కారణంగా సిడ్నీ స్టేజ్ షో రద్దు... అభిమానులకు క్షమాపణలు చెప్పిన మోహన్ లాల్

ఆస్ట్రేలియాలోని సిడ్నీ వేదికగా జరగాల్సిన తన లైవ్ స్టేజ్ షో వీసా సమస్య కారణంగా వాయిదా పడటంతో మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఊహించని పరిణామం పట్ల ఆయన అభిమానులకు, నిర్వాహకులకు క్షమాపణలు చెబుతూ సింగపూర్ నుండి ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. తన 50 ఏళ్ల సినీ కెరీర్‌లో ఇలాంటి పరిస్థితి ఎదురుకావడం ఇదే మొదటిసారి అని ఆయన పేర్కొన్నారు.సింగపూర్ లో ఉన్న తనకు ఆస్ట్రేలియా వీసా సమయానికి రాకపోవడం వల్లనే తాను సిడ్నీ వెళ్లలేకపోయానని, అయితే సింగర్ కేఎస్ చిత్రతో సహా మిగతా బృందమంతా ఇప్పటికే సిడ్నీ చేరుకున్నారని ఆయన తెలిపారు. ఇది టెక్నికల్ లేదా క్లెరికల్ పొరపాటు కావచ్చని, దీనికి ఎవరిని తాను బ్లేమ్ చేయదలచుకోలేదని, ఈ తప్పు పూర్తిగా తనదేనంటూ మొత్తం బాధ్యతను తానే మోస్తున్నట్లు మోహన్ లాల్ స్పష్టం చేశారు.



ఈ ప్రదర్శన కోసం చాలా దూరం నుండి డ్రైవ్ చేసుకుని వచ్చిన ప్రేక్షకులకు హృదయపూర్వక క్షమాపణలు తెలుపుతున్నానని, తాను పూర్తిగా అసహాయ స్థితిలో ఉన్నానని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. త్వరలోనే అదే టీమ్‌తో మళ్లీ సిడ్నీకి వచ్చి అద్భుతమైన షోను నిర్వహిస్తామని ఆయన అభిమానులకు గట్టి హామీ ఇచ్చారు.